జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్...
రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 185 | హైదరాబాద్, ఏప్రిల్ 27 బుధవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00



## మూడు టిమ్స్ ఆసుపత్రులకు...
# కేసీఆర్ భూమిపూజ

హైదరాబాద్ : రాజధాని హైదరాబాద్ నగరంలోని కొత్తపేట(ఎల్బీనగర్), ఎర్రగడ్డ చెస్ట్ హాస్పిటల్(సనత్ నగర్), అల్వాల్‌లో మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులకు ముఖ్యమంత్రి కేసీఆర్ భూమి పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు హరీశ్‌రావు, మహముద్ అలీ, వేముల ప్రశాంత్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, సుధీర్ రెడ్డి, మైనంపల్లి హన్మంత్ రావు, వివేకానంద గౌడ, కాలేరు వెంకటేశ్, సాయన్న, రాజ్యసభ సభ్యులు కే కేశవరావు, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ మూడు ఆస్పత్రుల్లో స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుతాయి. వైద్య విద్య కోసం పీజీ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ సీట్లు, నర్సింగ్, పారా మెడికల్ కాలేజీలు కూడా అందుబాటులోకి రానున్నాయి. ఒక్కో టిమ్స్‌ను 1000 బెడ్ల సౌకర్యంతో నిర్మించనున్నారు. ప్రతి ఆస్పత్రిలో 26 ఆపరేషన్ థియేటర్లు, 300 ఐసీయూ బెడ్స్‌తో పాటు ఆక్సిజన్ సౌకర్యం అందుబాటులోకి రానుంది.

ఎర్రగడ్డ టిమ్స్..
17 ఎకరాల్లో జీ ప్లస్ 14 అంతస్తుల్లో వెయ్యి పడకల ఆస్పత్రిని నిర్మించనున్నారు. ఈ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు రూ.882 కోట్లు కేటాయించారు.

కొత్తపేట టిమ్స్..
21.36 ఎకరాల్లో జీ ప్లస్ 14 అంతస్తుల్లో వెయ్యి పడకల ఆస్పత్రిని నిర్మించనున్నారు. ఈ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు రూ.900 కోట్లు కేటాయించారు.

అల్వాల్ టిమ్స్..
28.41 ఎకరాల్లో జీ ప్లస్ 5 అంతస్తుల్లో వెయ్యి పడకల ఆస్పత్రిని నిర్మించనున్నారు. ఈ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు రూ.897 కోట్లు కేటాయించారు.

జిల్లాలకు సూపర్ స్పెషాలిటీ సేవలు(మిగతా 2లో..)

# కాంగ్రెస్ పార్టీకి ప్రశాంత్ కిశోర్ ఝలక్



న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ఝలక్ ఇచ్చారు . 2024 ఎన్నికల్లో విజయం కోసం పార్టీ ఏర్పాటు చేసిన ఎంపవర్డ్ యాక్షన్ గ్రూప్ 2024లో చేరేందుకు ఆయన నిరాకరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విజయం కోసం ప్రశాంత కిషోర్ ఇచ్చిన ప్రజంటేషన్, విడతల వారీగా జరిగిన చర్చల అనంతరం కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ఎంపవర్డ్ యాక్షన్ గ్రూప్ 2024ని ఏర్పాటు చేశారు. ఈ గ్రూప్ లో చేరాల్సిందిగా సోనియా, రాహుల్ గాంధీలు ప్రశాంత్ కిషోర్‌కు ఆఫర్ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి కొన్ని బాధ్యతలు కూడా అప్పజెప్పినట్లు వార్తలు వచ్చాయి. అయితే గ్రూప్‌లో చేరేందుకు ప్రశాంత్ కిషోర్ నిరాకరించారన్న వార్తలు లీక్ అయ్యాయి. ఈ క్రమంలో ప్రశాంత్ కిశోర్ స్వయంగా స్పందించి ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆహ్వానాన్ని నిరాకరించినట్లు ప్రకటించారు. ఈఏజీలో భాగంగా పార్టీలో చేరాలని, ఎన్నికల బాధ్యత తీసుకోవాలని కాంగ్రెస్ ఉదారమైన ప్రతిపాదనను తిరస్కరిస్తున్నాను. ప్రస్తుతం పార్టీకి నాకన్నా నాయకత్వం, కలిసికట్టుగా నిర్మాణాత్మక సమస్యలపై దృష్టి సారించి సమిష్టి సంకల్పంతో అంతర్గత సమస్యలు పరిష్కరించడంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. అని ప్రశాంత్ కిషోర్ ట్వీట్ చేశారు. ప్రశాంత్ కిశోర్ ప్రకటనకు ముందు ట్వీట్ చేసిన కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రణదీప్ సింగ్ సూర్జేవాలా పీకేపై ప్రశంసల జల్లు కురిపించారు. పార్టీ కోసం ప్రశాంత్ కిషోర్ విలువైన సలహాలు ఇచ్చారని, దీనికి కాంగ్రెస్ పార్టీ ప్రశాంత్ కిశోర్‌ను అభినందిస్తున్నామని చెప్పారు.

# చిన్నారులకు మరో రెండు వ్యాక్సిన్లు..

### 6-12 వయసు వారికి కోవాగ్జిన్, 5-12 ఏళ్ల వారికి కార్బెవాక్స్



ఢిల్లీ: చిన్నారులకు కోవిడ్ టీకా పంపిణీ విస్తృతిని పెంచేందుకు మార్గం సుగమమైంది. భారత ఔషధ నియంత్రణ మండలి (డీసీజీఐ) మరో రెండు టీకాలకు అత్యవసర అనుమతులు జారీచేసింది. దీంతో దేశవ్యాప్తంగా చిన్నారులకు టీకా పంపిణీ వేగవంతం కానుంది. హైదరాబాద్‌కు చెందిన ఔషధసంస్థ భారత్ బయోటెక్ అభివృద్ధి చేసిన కోవాగ్జిన్ టీకాను 6-12 ఏళ్ల మధ్య వయసున్న పిల్లలకు ఇవ్వడానికి డీసీజీఐ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అదేవిధంగా, 5-12 ఏళ్ల వారికి బయోలాజికల్ ఇ తయారు చేసిన కార్బెవాక్స్ టీకా పంపిణీకి కూడా అనుమతులిచ్చింది. ఈ మేరకు సంబంధిత వర్గాలు మంగళవారం వెల్లడించాయి. కోవాగ్జిన్ టీకాను ఇప్పటికే 12ఏళ్లు పైబడిన వారికి ఇస్తున్నారు. దీన్ని చిన్న పిల్లలకు సైతం ఇచ్చేందుకు అనుమతి కోరుతూ భారత బయోటెక్ ఇదివరకే దరఖాస్తు చేసుకుంది. క్లినికల్ ట్రయల్స్ ఫలితాలను అందజేసింది. 5-12 వయసు చిన్నారుల కోసం అభివృద్ధి చేసిన కార్బెవాక్స్ టీకా పంపిణీ కోసం బయోలాజికల్ ఇ సంస్థ కూడా దరఖాస్తు చేసుకుంది. వీటి సమాచారాన్ని, ప్రయోగ పరీక్షల ఫలితాలను విశ్లేషించిన నిపుణుల కమిటీ ఈ రెండు టీకాలను అత్యవసర వినియోగానికి అనుమతించొచ్చని డీసీజీఐకి సిఫార్సుచేసింది.అయితే ఇందుకు ఇందుకు కొన్ని షరతులు విధించింది. టీకా పంపిణీ మొదలైన తర్వాత తొలి రెండు నెలల పాటు ప్రతి 15 రోజులకోసారి భద్రతా డేటాను అందజేయాలని ఆదేశించింది. ఆ తర్వాత 5 నెలల పాటు నెలకోసారి ఈ వివరాలను ఇవ్వాలని సూచించింది. ఇదిలావుండగా, 5 ఏళ్లు పైబడిన పిల్లలకు ఇచ్చే టీకాలకు అత్యవసర అనుమతులు లభించిన నేపథ్యంలోనే త్వరలోనే ఈ వయసు వారికి వ్యాక్సిన్ పంపిణీపై కేంద్ర ఆరోగ్యశాఖ నిర్ణయం ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు 12 ఏళ్లు పైబడిన పిల్లలకు జైడస్ క్యాడిలా అభివృద్ధి చేసిన జైకోవ్-డి టీకా పంపిణీకి కూడా డీసీజీఐ అత్యవసర అనుమతులు మంజూరు చేసింది. ప్రస్తుతం 12-18ఏళ్ల వారి కోసం రెండు టీకాలు అందుబాటులో ఉన్నాయి. భారత్ బయోటెక్ తయారు చేసిన కోవాగ్జిన్ టీకాను 15-18 ఏళ్ల వయసువారికి పంపిణీ చేస్తున్నారు. 12-14 ఏళ్ల పిల్లలకు ఇస్తున్న కార్బెవాక్స్ మాత్రం ప్రస్తుతం ప్రభుత్వ కేంద్రాల్లోనే ఉ ందుబాటులో ఉంది.

## దేశంలోని ఆదర్శ గ్రామాల్లో పదికి పది మనవే: మంత్రి కేటీఆర్..



హైదరాబాద్ : సంసద్ ఆదర్శ గ్రామీణ యోజన (ఎస్ఏజీవై) టాప్ 10 ఆదర్శ గ్రామాల లిస్టను ట్విటర్‌లో షేర్ చేశారు మంత్రి కేటీఆర్. సంసద్ ఎస్ఏజీవై టాప్ 10లో పది గ్రామాలు తెలంగాణకు చెందినవేనని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. టాప్ 20లో కూడా తెలంగాణకు చెందిన 19 గ్రామాలుండడం రాష్ట్రానికే గర్వకారణమని వెల్లడించారు. ముఖ్యంగా ఇవి పల్లెప్రగతి ఫలాలే అని వెల్లడించారు. పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు అభినందనలు తెలిపారు. ఇందతా ముక్కమంత్రి కేసీఆర్ విజన్‌కు ఇది నిదర్శనమని.. దాని వల్లే సాధ్యమైందని పేర్కొన్నారు కేటిఆర్.

## నిరుద్యోగులకు గుడ్‌న్యూస్.. గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల..

హైదరాబాద్ : నిరుద్యోగులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఎన్నాళ్ల నుంచో ఎదురుచూస్తున్న గ్రూప్ వన్ నోటిఫికేషన్ విడుదలైంది. 503 పోస్టుల భర్తీకి టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇటీవలే ఇంటర్వ్యూలను తొలగిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడంతో కేవలం ప్రిలిమ్స్, మెయిన్స్ అనే రెండు దశల్లో పరీక్ష నిర్వహించనున్నారు. ప్రిలిమ్స్ క్వాలిఫయింగ్ పేపర్ మాత్రమే. మెయిన్స్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా ఫైనల్ సెలెక్షన్ ఉంటుంది. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. తెలంగాణ ఏర్పడ్డాక తొలిసారి గ్రూప్ వన్ నోటిఫికేషన్ విడుదలైంది.

## అంగన్‌వాడీ సిబ్బందికి గ్రాట్యుటీ ఇవ్వాల్సిందే

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న అంగన్?వాడీ సిబ్బంది గ్రాట్యుటీకి అర్హులేనని సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ అభయ్ ఎస్.ఓకాతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. దీంతో దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం 25 లక్షల మంది అంగన్?వాడీ సిబ్బందికి లబ్ధి కలగనుంది. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న వివిధ పథకాలను అమలు చేయడంలో అంగన్‌వాడీ సిబ్బంది సేవలను పరిగణలోకి తీసుకొని సుప్రీం ఈ తీర్పునిచ్చింది. అంగన్‌వాడీ కార్యకర్తలు పూర్తిస్థాయి ఉద్యోగులు కాదన్న కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల విజ్ఞప్తిని తోసిపుచ్చిన (మిగతా 2లో..)

## పది పరీక్షలకు సర్వం సిద్ధం..

### 2,861 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు



హైదరాబాద్, : పదో తరగతి వార్షిక పరీక్షలు దగ్గరపడుతుండటంతో పది పరీక్షల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏడాది 2,861 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించినట్లుగా తెలిసింది. (మిగతా 2లో..)

# ఘనంగా ఉస్మానియా యూనివర్సిటీ ఫౌండేషన్ డే..

### నీళ్లతోనే అభివృద్ధి సాధ్యం అన్న బోయినపల్లి



హైదరాబాద్, : ఉద్యమంతో సాధించుకున్న స్వరాష్ట్రంలో నీళ్లు, విద్యుత్ రంగాల్లో అపూర్వ విజయాన్ని సాధించామని, ఇక మిగతా విషయాలపై దృష్టిని సారిస్తామని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన ఓ.యూ ఫౌండేషన్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సదర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పుష్కలంగా నీటి వనరులను పెంపొందించాలని అన్నారు. నీటి లభ్యత వల్ల వివిధ రకాల పంటలు, ముఖ్యంగా వరి సాగు అంచనాలకు మించి చేతికి వచ్చిందని ఆయన పేర్కన్నారు. మిషన్ కాకతీయ ద్వారా రాష్ట్రంలో దాదాపు 45 వేల చెరువులను పునరుద్ధరించడం జరిగిందని తెలిపారు. దీంతో భూగర్భ జలాలు పెరిగాయని, ప్రస్తుతం భూ గర్భంలో సుమారు 500 టీ.ఎం.సీ.ల మేరకు నీటి వనరులు అందబాటులో ఉన్నట్లు తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు సరఫరా చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో 24 గంటల పాటు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు వినోద్ కుమార్ అన్నారు. ఉద్యోగాల భర్తీ కోసం చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే పోలీస్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. త్వరలోనే మిగతా నోటికేషన్లు విడుదల అవుతాయని అన్నారు. యూనివర్సటీలలో ఉన్న ఖాళీల భర్తీకి వెంటనే చర్యలు తీసుకోవాలని, (మిగతా 2లో..)



జై భీమ్
పూలే, అంబేడ్కర్ చెప్పినట్లుగా అత్యధిక జనాభా ఉన్న మనం రాష్ట్రాన్ని పరిపాలించాలి.
గడచిన 74 సంవత్సరాలు పాలకులు మనల్ని రిప్రజెంటేషన్‌ల ద్వారా అడుక్కునేటట్లు చేశారు.
ఈ సంప్రదాయానికి చరమగీతం పాడి, మన రాష్ట్రాన్ని మనమే పాలించే విధంగా తయారవ్వాలి.
మన ఏకైక లక్ష్యం బహుజన రాజ్యాధికారం మాత్రమే కావాలి
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

# పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే నాగపూర్- అమరావతి జాతీయ రహదారి: తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు

బోనకల్, ఏప్రిల్ 26 ప్రజాపాలన ప్రతినిధి: పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే నాగపూర్-అమరావతి జాతీయ రహదారిని కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు విమర్శించారు. గ్రీన్ ఫీల్డ్ హైవే లో భూములు కోల్పోతున్న మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి, చిన్న బీరవల్లి, పెద్ద బీరవల్లి గ్రామాలకు చెందిన రైతులు చిన్న బీరవల్లి గ్రామంలో మంగళవారం రాత్రి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పోతినేని సుదర్శన్ రావు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలను కలుపుతూ అనేక రహదారులు ఉన్నాయని, ఆ రహదారులను మరింతగా విస్తరించి అభివృద్ధి చేయవచ్చు అన్నారు. కానీ ఉన్న రోడ్లను యథావిధిగా కొనసాగిస్తూ కొత్తగా జాతీయ రహదారులు వేయటం వల్ల రైతులకు, ఆయా గ్రామాల ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. మండలం లో నాలుగు గ్రామాలకు చెందిన రైతులు భూములు ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే వల్ల భూములు కోల్పోతున్నారనీ, నిరిమురం గ్రామంలో భూ నిర్వాసితుల తో జిల్లా అధికారులు సమావేశం ఏర్పాటు చేస్తే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో స్పష్టమైన సూచనలు చేశామన్నారు. ఆ సమావేశంలో రైతులందరూ ఏకగ్రీవంగా తాము భూములు ఇవ్వబోమని తీర్మానం చేశారన్నారు. ఆ తీర్మానం గురించి అధికారులు పట్టించుకోకుండా రైతులను ఇబ్బందులకు గురి చేసే నిర్ణయాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ రోడ్డు వల్ల భూములు కోల్పోతున్న రైతులతో పాటు ఇతర రైతుల కూడా తీవ్రంగా నష్టపోతారన్నారు. దగ్గరలో ఉన్న భూములకు వెళ్ళటానికి సుమారు పదిహేను ఇరవై కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసి ఆ భూములకు వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా అధికారులు



రైతులకు వాస్తవాలు వివరించకుండా ఒక్కొక్క గ్రామంలో ఒక రకంగా నష్ట పరిహారం గురించి చెబుతున్నారని, ఇది రైతులను మోసం చేయడమేనని అన్నారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో అధికారుల భూ సర్వే ను అడ్డుకున్నారని, రైతులు అందరు కూడా ఐక్యంగా కలిసి పోరాట రూపకల్పన చేసుకోవాలని కోరారు. రైతులందరూ ఐక్యమై పోరాటానికి సిద్ధమైతే తెలంగాణ రైతు సంఘం ముందుభాగాన ఉంటుందని స్పష్టం చేశారు. ఐక్య పోరాటాల ద్వారానే ఏదైనా సాధించవచ్చునని తెలిపారు. హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిని ఆరు లైన్ గా మార్చటానికి ప్రధానమంత్రి అంగీకరించారని, మరల నాగపూర్- అమరావతి జాతీయ రహదారి కి కొత్తగా భూముల సేకరణ ఎందుకని ప్రశ్నించారు. గ్రామాలలో కి వెళ్తున్న అధికారులు రైతుల భూములు ఇవ్వకపోతే నష్టపోతారని బెదిరింపు కార్యక్రమాలకు దిగారని, ఇది సరైన పద్ధతి కాదు అన్నారు. భూములు కోల్పోతున్న రైతులు అందరు కలిసి కమిటీ వేసుకోవాలని, ఆ కమిటీ ఆధ్వర్యంలో పోరాటాలు చేయాలని అప్పుడే రైతులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ రోడ్లు వల్ల పర్యావరణానికి తీవ్ర ఆటంకం కలుగుతుందన్నారు. ప్రజల ప్రయోజనాల కోసమే ప్రభుత్వాలు పని చేయాలే కానీ ప్రజలకు నష్టం కలిగించే విధానాలను అమలు చేయకూడదనే జ్ఞానం పాలకులకు లేకపోవడం బాధాకరమన్నారు. భూములు కోల్పోతున్న రైతుల అభిప్రాయాలను తీసుకోకుండా అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షుడు చింతలచెరువు కోటేశ్వర రావు సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు రైతు సంఘం నాయకులు మందడపు శ్రీనివాసరావు, దొంతి బోయిన రమేష్ డిసిసిబి డైరెక్టర్ పేరబత్తిని ప్రసాద్ పెద్ద బీరవల్లి, బ్రాహ్మణపల్లి, చిన్న బీరవల్లి గ్రామాలకు చెందిన భూములు కోల్పోతున్న రైతులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సిబ్బందికి గ్రాట్యుటీ ఇవ్వాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

సుప్రీంకోర్టు... గ్రాట్యుటీ చెల్లింపు చట్టం అంగన్‌వాడీ కేంద్రాలకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు వర్తిస్తుందని పేర్కొంది. దీంతో గ్రాట్యుటీ ఇవ్వాలంటూ 16 ఏళ్ల కిందట గుజరాత్ లో మొదలైన అంగన్?వాడీ కార్యకర్తల పోరాటం ఫలించినట్లయింది. అంగన్?వాడీ లబ్దిదారుల గుర్తింపు, పౌష్టికాహారం వండడం, పిల్లలకు ప్రీ స్కూల్ నిర్వహించడం, గర్భిణీలకు పాలు, ఇతర ఆహార సామగ్రి అందించడం వంటి ఎన్నో విధులు నిర్వహిస్తున్నామని, కాబట్టి తమకు గ్రాట్యుటీ ఇవ్వాలని అంగన్?వాడీ కార్యకర్తలు డిమాండ్ చేస్తూ వచ్చారు. సుప్రీం కోర్టు తాజా తీర్పుతో అంగన్?వాడీ సిబ్బందికి గ్రాట్యుటీ అందనుంది.

## పది పరీక్షలకు సర్వం సిద్ధం..

(మొదటి పేజీ తరువాయి)

2020లో 2,393 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా 2021లో కరోనా తీవ్రత నేపథ్యంలో పదో తరగతి పరీక్షలను నిర్వహించలేదు. ఈ ఏడాదికి అదనంగా మరో 468 పరీక్ష కేంద్రాలను పెంచారు. దాంతో ఈ విద్యా సంవత్సరంలో 2,861 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు మొత్తం 5.09 లక్షల మంది విద్యార్థులు హాజరుకాబోతున్నారు.కోవిడ్ నిబంధనలను అనుసరించే పదోతరగతి పరీక్షలను నిర్వహించనున్నారు. గతంలో పాటించిన నిబంధలను ఈ ఏడాది సైతం అమలు చేయనున్నారు. ముఖ్యంగా సామాజిక దూరాన్ని తప్పనిసరిగా పాటించనున్నారు. ఈ నేపథ్యంలోనే పరీక్ష కేంద్రాల సంఖ్య భారీగా పెరిగింది. మే 23 నుంచి జూన్ 1 వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం పదో తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులు జరుగుతున్నాయి. సెక్షన్‌కు ఒక ఉపాధ్యాయుడి చొప్పున పాఠశాలలకు టీచర్లు హాజరవుతున్నారు. ఈ సారి 6 పేపర్లకే విద్యార్థులు పరీక్షలు రాయనున్న విషయం తెలిసిందే.

## ఘనంగా ఉస్మానియా యూనివర్సిటీ ఫౌండేషన్ డే..

(మొదటి పేజీ తరువాయి)

ఖాళీలు లేకుండా చూడాలని ఆయన వైస్ ఛాన్సలర్ ప్రొ. రవీందర్ కు సూచించారు. రానున్న రోజుల్లో విద్యా, ఆరోగ్యం పై దృష్టిని సారిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జాతీయ లోక్ పాల్ కార్యదర్శి భరత్ లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభవృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కొనియాడారు. తాను దేశ జల వనరుల శాఖ కార్యదర్శిగా పనచేసిన అనుభవంతో విశ్లేషిస్తే తెలంగాణలో నీటి పారుదల రంగంలో గణనీయంగా ప్రగతిని సాధించిందని అన్నారు. కార్యక్రమంలో విద్యా శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఓ.యూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డీ. రవీందర్, రిజిస్ట్రార్ లక్ష్మీ నారాయణ, డీన్ మల్లేశం, రెడ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మూడు టిమ్స్ ఆసుపత్రులకు.. కేసీఆర్ భూమిపూజ

(మొదటి పేజీ తరువాయి)

గ్రేటర్ చుట్టూ నిర్మించనున్న నాలుగు సూపర్ స్పెషాల్టీ దవాఖానల వల్ల రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన ప్రజలకు కూడా వైద్యసేవలు మరింత చేరువకానున్నాయి. ముఖ్యంగా అల్వాల్-ఓఆర్ఆర్ మధ్య నిర్మించనున్న సూపర్ స్పెషాల్టీ దవాఖాన వల్ల సిద్దిపేట, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ తదితర జిల్లాల ప్రజలు ట్రాఫిక్ సమస్య లేకుండా సులువుగా చేరుకోవచ్చు. అంతేకాకుండా వైద్యసేవలు సకాలంలో పొందే వీలుంటుంది. గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్‌లో నిర్మించనున్న సూపర్ స్పెషాల్టీ దవాఖాన వల్ల నల్లగొండ, వరంగల్, యాదాద్రి%--%భువనగిరి తదితర జిల్లాల ప్రజలకు, గచ్చిబౌలిలోని టిమ్స్ వల్ల రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాల ప్రజలకు వైద్యసేవలు చేరువ కావడంతో పాటు సులభంగా దవాఖానలకు చేరుకునే వీలుంటుంది. ఆ జిల్లాల నుంచి వచ్చే రోగులు నగరంలోని నిమ్స్, ఉస్మానియా, గాంధీ వంటి దవాఖానలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రేటర్ సరిహద్దులో ఉన్న నూతన సూపర్‌స్పెషాలిటీ దవాఖానల ద్వారా సేవలు పొందే వీలుంటుంది.

## అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు కృష్ణ మాదిగ





మధిర, ఏప్రిల్ 26 ప్రజా పాలనప్రతినిధి : మండలం పరిధిలో మాటూరు గ్రామంలో లో మంగళవారం నాడు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ విగ్రహావిష్కరణ లో భాగంగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాజ్యాంగాన్ని అవమానించిన కేసీఆర్ తగిన మూల్యం చెల్లించక తప్పదు.రాజ్యాంగాన్ని అవమానించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించాలి అని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు మంగళవారం మండల పరిధిలోని విద్యానగర్ మాటూరు లో అభ్యుదయ యోజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కు రానున్న రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఎబిసిడి వర్గీకరణ కోసం రానున్న రోజుల్లో మరో పోరాటానికి అందరూ సిద్ధంగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ఏపీ మాజీమంత్రి జవహర్ పార్టీల నాయకులు అభ్యుదయ యోజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పూలే అంబేడ్కర్ కలలను నిజం చెయ్యాలంటే బహుజన రాజ్యాధికారం రావాలి

**పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ కటికల కె.శివభాగ్యరావు**



కొవ్వూరు, ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ కలలను నిజం చెయ్యాలంటే బహుజనులు రాజ్యాధికారం పొందాలని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ కటికల కె.శివభాగ్యరావు బహుజన్ అన్నారు. సోమవారం కొవ్వూరు పట్టణంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాజమండ్రీ నియోజకవర్గ స్థాయి సమావేశం తూర్పుగోదావరి జిల్లా కన్వినర్ తాతా కృష్ణారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పార్స్ జాతీయ కన్వినర్ కె.శివభాగ్యరావు బహుజన్ మాట్లాడుతూ 75 సంవత్సరాలుగా బీసీ, ఎస్.సీ, ఎస్.టీలు అణగారిపోతున్నారని అన్నారు. రాజ్యాధికారంలో మంత్రులుగా, సభాపతులుగా నియమించబడి నప్పటికీ సమాజంలో అణగారిపోతున్న వారికోసం చట్టాల అమలు నోచుకోవడం లేదని తెలిపారు. ఎస్.సీలకు సబ్ ప్లాన్ ఏర్పాటు చేసినపట్టికి ప్రస్తుతం ఆ ప్లాన్ ఎటుపోయిందో తెలీదని, బహుజనుల గొంతు వినిపించడంతో పాటు వారి అభ్యున్నతి జరగాలన్నదే లక్ష్యంగా పూనుకున్నామని చెప్పారు. పూలే అంబెద్కర్ ఆశయాల ను అనుసరిస్తూ బిసి ముఖ్యమంత్రి కావలనే లక్ష్యంతో ఏర్పాటు చేసామని తెలిపారు. ఇప్పటి వరకూ రాష్ట్రంలో 50 నియోజకవర్గాలలో కమిటీలను పూర్తి చేసామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఇన్ చార్జ్ గూడూరి సీతా మహాలక్ష్మి, , ఏపీ స్టేట్ కన్వినర్ మట్ట వీరబాబు, ఏపీ స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి అప్పారావు, ఆరికిరేవుల సర్పంచ్ మట్టా శ్రీనివాస్ తదితర బహుజన నాయకులు పాల్గొన్నారు.





## జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 26 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్వరుణ్ రెడ్డి తో కలిసి జిల్లా గ్రామీణ అభివృద్ధి,పంచాయతీ శాఖల అధికారులు,మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన అభివృద్ధి పనులలో ఉపాధి కూలీలకు పని పని కల్పించి పనీ కల్పించిత్వరలోనే పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.తెలంగాణకు హరితహారం కార్యక్రమం లో భాగంగా నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా నర్సరీలలో ముక్కలు సిద్ధం చేయాలని, మొక్కల సంరక్షణ లోప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీల పరిధిలో పన్నుల వసూళ్లలో 100 శాతం పూర్తి చేసి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులు పర్యవేక్షిస్తూపనులు వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రవి కృష్ణ, శ్రీనివాస్, రత్నమాల, తదితరులు పాల్గొన్నారు.

## పార్స్ గాజువాక అసెంబ్లీ యువజన విభాగం అధ్యక్షుడుగా అడ్డురీ శ్రీనివాస్ నియామకం



విశాఖపట్నం ఏప్రిల్,26 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) గాజువాక అసెంబ్లీ యువజన విభాగం అధ్యక్షుడుగా అడ్డురీ శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు గాజువాక అసెంబ్లీ యువజన విభాగ అధ్యక్షుడుగా గూడూరు సీతామహాలక్ష్మీ, అడ్డురీ శ్రీనివాస్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆమె పేర్కొన్నారు అడ్డురీ శ్రీనివాస్ నియామకం పట్ల పలువురు బహుజనులు హర్షం వ్యక్తం చేసారు.

## పార్స్ గాజువాక అసెంబ్లీ మహిళా విభాగం అధ్యక్షురాలుగా యస్.వెంకట లక్ష్మి నియామకం



విశాఖపట్నం ఏప్రిల్,26 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) గాజువాక అసెంబ్లీ మహిళా విభాగ అధ్యక్షురాలుగా యస్.వెంకట లక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు గాజువాక అసెంబ్లీ మహిళా విభాగానికి అధ్యక్షురాలుగా గూడూరు సీతామహాలక్ష్మీ, యస్.వెంకట లక్ష్మి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆమె పేర్కొన్నారు యస్.వెంకట లక్ష్మి నియామకం పట్ల పలువురు బహుజనులు హర్షం వ్యక్తం చేసారు.

## ఘనంగా కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలు



మేడిపల్లి, ఏప్రిల్ 26 (ప్రజాపాలన ప్రతినిధి):పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణగౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ నూతన కార్యాలయంలో డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కాలనీవాసులు, మహిళలు బొడిగె స్వాతి కృష్ణ గౌడ్ లకు పుచ్చ గుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి టీఆర్ఎస్ నాయకులు పప్పుల అంజిరెడ్డి, బైటింటి ఈశ్వర్ రెడ్డి, బండారు రవీందర్, యాసారం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంజన్ కుమార్ యాదవ్ ను కలిసిన సైదులు నాయక్..



కొనిజర్ల, ఏప్రిల్ 26 (ప్రజాపాలన న్యూస్):కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఖమ్మం ఇన్చార్జి అంజన్ కుమార్ యాదవ్ ను వైరా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు బాదావత్ సైదులు నాయక్ కలిశారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఖమ్మం పర్యటన నిర్వహించారు. ఇందులోభాగంగా తొలుత అంజన్ కుమార్ యాదవ్ ను మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ తో కలిసి సైదులు నాయక్ చర్చించారు. వరంగల్ లో రాహుల్ గాంధీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ భారీగా కార్యకర్తలు తరలించి లక్షలాదిగా రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి



మంచిర్యాల బ్యూరో, ఏప్రిల్ 26, ప్రజాపాలన :జిల్లాలో మే 6వ తేదీ నుండి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను సంబంధిత శాఖల సమన్వయంతో పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భారతి హెూళికేరి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్తో కలిసి అధికారులతో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మే 6వ తేదీ నుండి 24వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 9 గం॥ల నుండి మధ్యాహ్నం 12 గం॥ల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లాలో పరీక్షల నిర్వహణ కోసం 31 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రథమ సంవత్సరంలో 6 వేల 627 మంది విద్యార్థులు జనరల్, 1 వేయి 313 మంది విద్యార్థులు ఒకేషనల్ పరీక్షలు వ్రాయనుండగా, ద్వితీయ సంవత్సరంలో 6 వేల మంది జనరల్, 1 వేయి 285 మంది ఒకేషనల్ పరీక్షలు వ్రాయనున్నారని తెలిపారు. జిల్లా పరీక్షల కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, 25 కేంద్రాలకు 1 బృందం చొప్పున ఫ్లయింగ్ స్క్వాడ్, 15 కేంద్రాలకు 1 బృందం చొప్పున సిట్టింగ్ స్క్వాడ్స్ను నియమించడం జరిగిందని తెలిపారు. పోలీసు శాఖ పరిధిలో గుర్తించిన భద్రత కేంద్రాలలో పరీక్షల సంబంధిత పత్రాలు, సామాగ్రి భద్రపర్చడం జరుగుతుందని, పరీక్షల సమయానికి ఆయా పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలు అందజేయడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్లను ఉదయం 8 గం?ల నుండి మధ్యాహ్నం 12 గం?ల వరకు మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన ఇన్విజిలేటర్లు, సిబ్బందిని నియమించాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా బస్సులు నడిపించాలని, పరీక్ష సమయంలో ఉదయం 8 గం॥ల నుండి మధ్యాహ్నం 1 గం॥ల వరకు పరీక్ష కేంద్రాలలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. విద్యార్థులు పరీక్షలకు హాజరు నమోదు కోసం ఏర్పాటు చేసిన మొబైల్ యాప్లో వివరాలు వెంటనే నమోదు చేయాలని తెలిపారు. తరగతి గదులు, పరీక్ష కేంద్రాల ఆవరణ పరిశుభ్రంగా ఉండే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శైలజ, జిల్లా వైద్యాధికారి సుబ్బారాయుడు, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పంటకు సాగు నీరు అందించేందుకు చర్యలు: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 26 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లాలో రైతులు సాగు చేసే పంటకు సకాలంలో సాగునీరు అందించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం తో కలిసినీటిపారుదల శాఖ అధికారులు,సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రాజెక్టుల కింద చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఆడ, వట్టి వాగు ప్రాజెక్టుల కింద ఖరీఫ్ సీజన్కు సాగునీరు అందించే విధంగా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కాలువలలో ఎలాంటి పూడిక లేకుండా తొలగింపు పనులు చేపట్టాలని చెరువులు కుంటల కింద తూముల ద్వారా సాగునీరు అందించేందుకు అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. పనుల నిర్వహణలో సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమములో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జస్టిస్ పున్నయ్య సిఫార్సులపట్ల అధికారుల నిర్లక్ష్యం



మెట్పల్లి, ఏప్రిల్ 26 (ప్రజాపాలన): మెట్పల్లి పట్టణంలో మంగళవారం దళిత గిరిజన బహుజన సంఘాల ఆధ్వర్యంలో దళితుల ఆత్మగౌరవ పోరాట ర్యాలీలో అఖిల భారతీయ గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ప్రొఫెసర్ సునావత్ దేవదాస్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ నాయక్ మాట్లాడుతూ ర్యాలీలో నియోజకవర్గంలోని దళిత గిరిజన బహుజన వర్గాల ప్రజలు అనేక సంఖ్యలో పాల్గొని ఆత్మగౌరవ ర్యాలీ ని విజయవంతం చేశారని అన్నారు. కావున నియోజకవర్గ ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. మల్లాపూర్ మండలం నడికూడా గ్రామం మరియు మెట్పల్లి పట్టణంలోని ఆరాపేటలో దళితులను కుల వివక్షతకు గురిచేయడం జరిగిందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితులను అవమానించిన నిందితులను వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే బాధిత కుటుంబాలకు ప్రభుత్వ తరుపున భరోసా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జస్టిస్ పున్నయ్య సిఫార్సుల ప్రకారం అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పాలకులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నీరుకారుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు అరవింద్ రాథోడ్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాష్ నాయక్, అంబేద్కర్ సంఘ నాయకులు ఎర్ర రమేష్, దళిత బహుజన సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మైనంపల్లి పై వస్తున్న అసత్య ఆరోపణలను ఖండిస్తున్నాం



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి ) : మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పై భూమి కబ్జా చేశాడంటూ కొందరు మీడియా మాధ్యమాల్లో చేస్తున్న అసత్య ఆరోపణలు ఖండిస్తున్నాం అని శ్రీ వేంకటేశ్వర ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ తెలిపింది. ఈ మేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అసోసియేషన్ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు మహిపాల్ రెడ్డి విజయ్ ఎన్ రాజు లు మాట్లాడారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అల్వాల్ గల పాకాల కుంట(జొన్న బండ) గ్రామంలో సర్వే నెంబర్ 575 నుంచి 580 వరకు గల దాదాపు 150 ఎకరాల భూమి లో 25 ఎకరాల భూమి(367 ప్లాట్స్) ని 1996 సంవత్సరంలో స్థానిక ప్రజలైన తాము కొనుగోలు చేశామని తెలిపారు. ఇట్టి భూమిని 2005 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం అర్బన్ సీలింగ్ ల్యాండ్(యు ఎల్ సి) ల్యాండ్ కింద డిక్లేర్ చేసిందని పేర్కొన్నారు. తామందరం ప్రతి ఒక్క ప్లాట్ కి మళ్లీ ప్రభుత్వానికి డీడీ రూపంలో డబ్బులు చెల్లించి యు ఎల్ సి, ఎండార్స్మెంట్ సర్టిఫికెట్ల ద్వారా తాము అట్టి భూమి తిరిగి సొంతం చేసుకున్నామని తెలిపారు. 2010 సంవత్సరంలో 10 వేలు చెల్లించడం ద్వారా తమకు ల్యాండ్ రెగ్యులరైజేషన్ (ఎల్ఆర్ఎస్ ) కూడా లభించింది అని అన్నారు. కాగా ఇట్టి భూమిని 2020 సంవత్సరం లో హజీజ్ జీలాని అనే వ్యక్తి తమ పూర్వీకులదీ అంటూ వంద మంది రౌడీలతో అనేక మారణాయుధాలతో తమను బెదిరించి ల్యాండ్ స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ని కలిసి తమకు సహాయం చేయాల్సిందిగా కోరామని తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. దీంతో ఎలాగైనా ఎమ్మెల్యే పై బురదజల్లలనే ఉద్దేశంతో హజీజ్ జీలాని అనే వ్యక్తి ఎమ్మెల్యే పై అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి ఏప్రిల్ 26: నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫాలను కొడంగల్ మున్సిపల్ చైర్మన్ ఆర్. జగదీశ్వర్రెడ్డి పంపిణీ చేశారు. మంగళవారం స్థానిక మక్కామజీద్ లో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం నుంచి వచ్చిన దుస్తులను నిరుపేద ముస్లింలకు అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, రెవెన్యూ అధికారి సురేష్ ను మైనార్టీ నాయకులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఉషారాణి, మాజీ సర్పంచ్ రమేష్ బాబు, మైనార్టీ నాయకులు ఎస్ఎం గౌసన్, అన్వర్ హుసేన్, అబ్దుల్ కరీమ్ %ఝుంఅఎ% ఇంతియాజ్ ఇసకపాష్ జహ్యాతే రహమాతఖాన్ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రులు బయో మెడికల్ వ్యర్థాలను సక్రమంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి



మంచిర్యాల బ్యూరో, ఏప్రిల్ 26,ప్రజాపాలన :జిల్లాలోని ఆసుపత్రుల నుండి వెలువడే బయో మెడికల్ వ్యర్థ పదార్థాలను సకాలంలో మెడికల్ యూనియన్ల సమన్వయంతో ఎప్పటి కప్పుడు నిల్వ లేకుండా తరలించేందుకు తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భారతి హెూళికేరి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జాతీయ కాలుష్య నియంత్రణ మండలి, బయో మెడికల వ్యర్థాల నిర్వహణ సంస్థ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1900 పడకలు ఉన్నందున, మెడికల్, డెంటల్ అసోసియేషన్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల సమన్వయంతో బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ సంస్థకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రుసుము చెల్లించి అందించాలని తెలిపారు. బయో మెడికల్ వేస్టేజ్ మేనేజ్మెంట్ – 2016 అమలులో భాగంగా జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలోని ఆసుపత్రులు కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు కలిగి ఉండాలని, కాలుష్య నియంత్రణ మండలి అనుమతి కలిగిన వెంకటరమణ రేటర్స్ సంస్థ వారు బయో మెడికల్ వ్యర్థాలను అన్ని ఆసుపత్రుల నుండి సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ భిక్షపతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుబ్బారాయుడు, సి.ఐ., మున్సిపల్ కమీషనర్ బాలకృష్ణ, ఐ.ఎం.ఎ. ప్రతినిధులు, డెంటల్ అసోసియేషన్ ప్రతినిధులు, నంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద గోపవరం సొసైటీ నందు ధాన్యం కొనుగోలు ప్రారంభించిన శీలం అక్కిరెడ్డి



మధిర ఏప్రిల్ 26 ప్రజా పాలన ప్రతినిధి నియోజకవర్గ పరిధిలో మంగళవారం నాడు మండల పరిధి లోని పెద్దగోపవరం సహకార సంగం బనిగండ్లపాడు నందు ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెద్ద గోపవరం, బనిగండ్లపాడు, చొప్పకట్లపాలెం, బంజర, కంద్రిక, గ్రామాల సెంటర్లను మంగళవారం నాడు సహకార సంగ అధ్యక్షుడు శీలం అక్కిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శీలం అక్కిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని అయన తెలిపారు. ఈ కార్యక్రమములో బనిగండ్లపాడు సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, పెద్దగోపవరం ఎంపిటిసి సగ్గుర్తి కిశోరే బాబు, సంగ ఉపాధ్యక్షుడు ఇశ్రాయేలు, డైరెక్టర్ లు వేమిరెడ్డి వెంకట్ రెడ్డి, శీలం పుల్లారెడ్డి, తల్లపురెడ్డి రామి రెడ్డి, కొత్తపల్లి మరియమ్మ , ఎఈఒ దాత్రి, సిఈఒ వీరారెడ్డి, సాంబయ్య రైతులు పాల్గొన్నారు.

# పరిస్థితులకు అనుగుణంగా ప్రైవేట్ పాఠశాలలు బలోపేతం చేయాలి

## వేణు కళ్యాణ్, లైఫ్ అండ్ బిజినెస్ కోచ్



మంచిర్యాల బ్యూరో, ఎప్రిల్26, ప్రజాపాలన: మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ట్రస్మా జిల్లా అధ్యక్షులు రాహుల్ విష్ణువర్ధన్ రావు అద్వర్యం లో జిల్లాలోని కరస్పాండెంట్ అందరికీ మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఎం కన్వెన్షన్ హాలులో ట్రస్మా జిల్లా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ లు పాల్గొన్నారు. ఈ సెమినార్ కు లైఫ్ , బిజినెస్ కోచ్ వేణు కళ్యాణ్ హాజరయ్యి ప్రసంగించారు. ఈ రోజుల్లో విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని ఆయన సూచించారు. ప్రైవేట్ పాఠశాలలో విద్యా బోధన చేసే విధానంతో కరోనాతో కుదేలైన ప్రైవేట్ విద్యా వ్యవస్థ తిరిగి గాడిలో పడేలా తీసుకునే చర్యలపై ఆయన ప్రాజెక్టు ద్వారా వివరించారు. విద్యా వ్యవస్థ పై సోషల్ మీడియా ప్రభావం, విద్యార్థులకు బోధించే విధానం, ప్రైవేట్ పాఠశాలలో పటిష్టత తదితర అంశాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు రాపోలు విష్ణువర్ధన్ రావు, ప్రధాన కార్యదర్శి ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి సురభి శరత్ కుమార్, పట్టణ అధ్యక్షులు ఉస్మాన్ పాష, విజన్ కళాశాల యాజమాన్యం మరియు జిల్లాలోని సుమారు 100 మంది కరస్పాండెంట్ లు పాల్గొన్నారు.


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహోనుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 27, ఏప్రిల్ 2022


## డాలర్ ఆధిపత్యానికి ఆఖరి రోజులు

ఉక్రెయిన్ మీద రష్యా గత 60 రోజులుగా యుద్ధం చేస్తోంది. ఈ యుద్ధం వల్ల ప్రపంచ దేశాలు ఇప్పటికే తీవ్ర ఆర్థిక భారాన్ని ఎదుర్కొంటున్నాయి. అసలు ఈ యుద్ధ పర్యవసానాలు మరింత విషమంగా ఉండవచ్చని పరిశీలకులు అంటున్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ యుద్ధాన్ని మొదలుపెట్టడానికి కారణం ఏమిటి? అమెరికా గత రెండు దశాబ్దాలుగా నాటో కూటమి ద్వారా తూర్పు యూరోపులో రష్యా సరిహద్దులదాకా తన ప్రభావాన్ని విస్తరింపచేయడమేనని చెప్పి తీరాలి. అమెరికా చర్యలు రష్యా భద్రతను దెబ్బతీసేవిగా ఉన్నాయి. ఉక్రెయిన్‌ను అంతిమంగా నాటోలోకి లాగి రష్యా నగరాలను తన క్షిపణుల గురిలోకి తీసుకురావడానికి అమెరికా చేస్తున్న ప్రయత్నాలు రష్యా కోపానికి కారణమయ్యాయి. ఇప్పటికీ 'నాటోలో చేరను' అని ఒక చిన్న ప్రకటన చేసి, వేలాది ఉక్రెయిన్ల ప్రాణాలను కాపాడే చిన్న పనిని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ చెయ్యట్లేదు! దీన్ని బట్టి అమెరికా చేతిలో అతడు ఎంత కీలుబొమ్మగా మారాడో, రష్యా మీద అమెరికా పరోక్ష యుద్ధంలో ఎలా పావు అయ్యాడో అర్థమవుతుంది. ఇదిలా ఉంటే అమెరికా ప్రోద్బలంతో రష్యాని 'స్విఫ్ట్ ప్లాట్ ఫార్మ్' నుంచి బహిష్కరించారు. ఆ దేశ డాలర్ వనరులను సీజ్ చేశారు. అంతటితో ఆగకుండా రష్యాపై ఆర్థిక ఆంక్షలు విధించారు. ఈ అనాలోచిత చర్యల ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా ధరలు తీవ్రంగా పెరిగాయి. ప్రపంచ ప్రజల ఆర్థిక అవస్థలు మరింత మిక్కుటమయ్యాయి. ఈ పరిణామాల దీర్ఘకాలిక పర్యవసానాలు ఏమిటి? అమెరికా ఎందుకు ఇంత తప్పిదం చేసిందో చర్చించడమే ఈ వ్యాసం ఉద్దేశం.రెండవ ప్రపంచ యుద్ధానంతరం అమెరికా అతి పెద్ద పెట్టుబడిదారీ దేశంగా ఆవిర్భవించింది. గ్లోబల్ ఆర్థిక వ్యవస్థకు తిరుగులేని నాయకుడుగా ప్రభవించింది. అయితే అంతర్గత పరిస్థితుల వల్ల, నాయకత్వ పాత్రను పక్కన పెట్టి, సొంత లాభం చూసుకుంది. అన్ని దేశాలూ అలానే చేస్తాయి కదా, అమెరికాను ఆక్షేపించడం ఎందుకు? అమెరికాకి ఉన్న వెసులుబాటు ఏమిటంటే, తన కరెన్సీ డాలరును ప్రపంచ కరెన్సీగా చెలామణీ చేసే సత్తా కలిగి ఉండడం. ఉదాహరణకి, రూపాయే గ్లోబల్ కరెన్సీ అనుకుందాం, రూపాయలతో మనదేశం అన్ని దేశాలనుంచి అన్ని వస్తువులు కారు చవకగా కొనుక్కోగలుగుతుందనుకుందాం. రూపాయి మారకం విలువ రోజురోజుకు పెరిగితే, మన కొనుగోలు శక్తి కూడా పెరుగుతుంది. పర్యవసానమేమిటి? మనదేశంలో ఉత్పత్తయ్యే వస్తువులు కాక, బయట నుంచి వచ్చే సరుకులకు అలవాటు పడతాం. మన రూపాయలు ప్రపంచానికి అరువిచ్చి వడ్డీలు వసూలు చేసుకుంటాం. ఉత్పత్తిదారులమల్లా వడ్డీ వ్యాపారులమవుతాం. ఇది ఎప్పటికీ కొనసాగాలంటే ప్రపంచం రూపాయిని ఒప్పుకునేలా చేయాలి. రూపాయి మారకం విలువ పెరగాలి. మిగతా దేశాల కరెన్సీ విలువ తగ్గాలి. అమెరికా ఇదే చేస్తోంది మరి. తప్పేమిటి అని మీరు అడగవచ్చు. సాటి దేశాల అవసరాలను పణంగా పెట్టి తన కొనుగోలుశక్తి పెంచుకోవడమే అమెరికా చేసే తప్పు. 1970 నుంచి పెరిగిన లేబర్ ఖర్చుల వల్ల, అమెరికా తన పెట్టుబడిని చాలావరకు విదేశాలకు తరలించి, తన కార్పొరేట్ పెట్టుబడిదారీ వర్గానికి అధిక లాభాలను ఆర్జించి పెట్టింది. దరిమిలా శ్రామిక, మధ్యతరగతి జీతాలు పెరగడం ఆగిపోయాయి. అయితే, డాలర్ అనుకూలత వల్ల, చైనాలో చవకగా తయారు చేసే సరుకులను దిగుమతి చేసుకుని, ఘనీభవించిన మధ్య తరగతి జీతాలతోనే వారి జీవన ప్రమాణాలను పెంచే ఒక వ్యూహాన్ని అమెరికా అమలుచేసింది. ఇది ఇలానే సాగాలంటే ప్రపంచంలో ఆర్థిక లావాదేవీలను డాలర్ శాసించగలగాలి. అయితే, గత పదేళ్ళుగా, ప్రపంచ వాణిజ్యంలో అమెరికా వాణిజ్యం 10శాతానికి పడిపోయిందని, డాలర్‌నే ప్రపంచ దేశాలు నమ్ముకోవాల్సిన అవసరం లేదని %+శీశ్రీసమ్ఖిఅ ఝఖఎష్ట్రం% సంస్థ ఒక నివేదికలో చెప్పింది. 1990ల నుంచే డాలరుకు ప్రత్యామ్నాయం చూసుకుంటున్న దేశాలమీద అమెరికా కన్నెర్ర చేయడం మొదలు పెట్టింది. యూరో కరెన్సీతో లావాదేవీలు చేయప్రయత్నించిన సద్దాంహుస్సేన్ను మట్టి కరిపించి, ఇరాక్ ఆయిల్ కంపెనీలను తన ఆధిపత్యం కిందకు తెచ్చుకుంది. అలాగే లిబియా అధ్యక్షుడు గడాఫీకి అదే గతి పట్టించింది. అలాగే ఇరాన్ మీద ప్రత్యక్షంగా దాడి చేయలేక, ఆంక్షలు విధించి, ఆ దేశ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసింది. ఇక ఎప్పుడో అప్పుడు చైనా తన కరెన్సీ అయిన అంతర్జాతీయ చెల్లింపుల్లోకి తెస్తుందేమో అని భయపడుతోంది. ఇప్పటికే చైనా మీద పరోక్ష యుద్ధం మొదలుపెట్టింది. ఈ క్రమంలో ఇప్పుడు రష్యా వంతు వచ్చింది.ప్రపంచీకరణ విధానాలను అమలుచేసే అన్ని దేశాలు శాంతియుతంగా ఆర్థికాభివృద్ధిని సాధించగలుగుతాయని 1990ల్లో అమెరికా చెప్పింది. చైనాతో పాటు, సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమై, స్వతంత్ర ఉనికిని సాధించుకున్న దేశాలనూ పెట్టుబడిదారీ విధానాలను అనుసరించేలా చేసింది. తీరా చైనా ఇచ్చిన పోటీలో అమెరికా వెనుకపడింది. ఈ పరిస్థితి వాషింగ్టన్‌కు మింగుడుపడలేదు. చివరికి తన ఉదారవాద భావజాలానికి స్వస్తి చెప్పి, తనకు ఏది అనువుగా ఉంటే అదే చేస్తా అనే స్థితికి అమెరికా చేరుకుంది! ఇటీవలి కాలంలో అమెరికా అనేక దేశాలను తమ డాలరు వనరులను, తమ ఫెడరల్ బ్యాంకులో సెక్యూరిటీలు కొనుక్కుని దాచుకొమ్మని ప్రోత్సహించింది. తీరా పలు దేశాలు తను చెప్పిన మాట వినట్లేదని, వారి డిపాజిట్లను స్వాహా చేసే పనికి పూనుకుంది! ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, లిబియా, తమ బ్యాంకుల్లో దాచుకున్న రిజర్వులనే కాక, ఇప్పుడు రష్యా దాచుకున్న 630 బిలియన్ డాలర్ల వనరులని కూడా ఫ్రీజ్ చేసింది. ఇది పూర్తిగా ప్రమాదకరమైన ఏకపక్ష పెదధోరణి. ఈ దెబ్బతో, ఏదో వడ్డీ వస్తుందని ఆశపడి, అమెరికా బ్యాంకుల్లో డాలర్ల డిపాజిట్ చేస్తే వచ్చే పెను ప్రమాదం మీద అన్ని దేశాలు ఆలోచించుకోవాల్సిన పరిస్థితి కల్పించింది.తన పావు అయిన ఉక్రెయిన్ మీద దాడి చేసిన రష్యాని ప్రత్యక్షంగా ఎదుర్కొనే సాహసం చేయలేక, దాని పెట్రో డాలర్లను ఫ్రీజ్ చేసి, దిగుమతులు కొనుక్కోవడానికి డబ్బులు లేకుండా చేయడం అనే చర్య అందరిని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ గతి రేపు ఎవరికైనా పట్టవచ్చు. రాజకీయ విషయాలను ఆర్థిక విషయాలతో ముడి పెట్టకూడదన్నది ఈనాటి గ్లోబల్ పెట్టుబడిదారీ నీతి. అట్లా దెబ్బకు రూబుల్‌ను పతనం చేసి, ఆర్థిక సంక్షోభం పుట్టించి, పుతిన్‌పై రష్యా ప్రజల్లోనే వ్యతిరేకత వచ్చేలా చేసి, పుతిన్‌ను అధికారం నుంచి కూలదోయడానికే అమెరికా పథకం రచించిందని అంతర్జాతీయ వ్యవహారాల వ్యాఖ్యాతలు చెబుతున్నారు. అంతేకాక, రష్యాని ఉక్రెయిన్ మీద దీర్ఘకాలిక యుద్ధంలోకి దించి, ఉక్రెయిన్లకి యుద్ధసామగ్రిని సరఫరా చేసి, ముగ్గులోకి దింపి, సంక్షోభంలోకి రష్యాని లాగి, తన సుదీర్ఘ శత్రువును శాశ్వతంగా దెబ్బతీసేందుకు అమెరికా ప్రయత్నిస్తోందని కూడా అంతర్జాతీయ వ్యవహారాల నిపుణులు అంటున్నారు. ఈ విధంగా పుతిన్ అడ్డు తొలిగితే, రష్యాలో ఉన్న సహజ వాయు వనరులను కూడా తమ కంపెనీల ద్వారా స్వాయత్తం చేసుకోవాలని అమెరికా కుయుక్తులు పన్నుతోంది. ఇవి సఫలమయితే, ఇంధన భద్రతలో కొన్ని దశాబ్దాల పాటు అమెరికాకి ఢోకా ఉండదు.

## మన విదేశీ వ్యూహం స్వతంత్రమేనా?



ఉక్రెయిన్‌లో యుద్ధం భారత విదేశీ విధానంపై రెండు ప్రశ్నలు లేవనెత్తింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడిని ఖండిస్తూ ఐక్యరాజ్యసమితిలో చేసిన తీర్మానాలపై ఓటింగ్‌కు భారత్ గైర్హాజరు అయింది. అమెరికా వైఖరిని తోసిరాజని రష్యా నుంచి ముడిచమురు కొనాలని భారత్ నిర్ణయం తీసుకుంది. ఇది భారత్ స్వతంత్ర విదేశీ విధానాన్నీ, దాని వ్యూహాత్మక స్వయంప్రతిపత్తినీ సూచిస్తుందని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఉక్రెయిన్‌పై సైనిక దాడి విషయంలో తన వైఖరిని అమెరికా పలు సందర్భాల్లో వెల్లడిస్తూనే ఉంది. భారత్ అన్ని సందర్భాల్లోనూ అమెరికాకు నచ్చజెబుతూనే ఉంది. అమెరికాతో రక్షణరంగంలో పొత్తు కొనసాగుతున్నంతవరకూ భారత్ తనదైన స్వతంత్ర విదేశీ విధానాన్ని అవలంబించే ఆస్కారమే లేదని గ్రహించాలి. ఉక్రెయిన్‌లో సైనిక ఘర్షణలకు సంబంధించి మోదీ ప్రభుత్వం తీసుకున్న వైఖరిని పరిశీలిస్తే అమెరికాకు ఆధీనురాలైన మిత్రదేశంగా భారతదేశం ఉందని భావించడం తప్పవుతుందని కొంతమంది వాదిస్తున్నారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడిని ఖండిస్తూ ఐక్యరాజ్య సమితిలో చేసిన తీర్మానాలపై ఓటింగ్‌కు భారత్ గైర్హాజరు అయింది. రష్యా నుంచి ఏ దేశం కూడా చమురు, సహజ వాయువును కొనకూడదన్న అమెరికా వైఖరిని తోసిరాజని రష్యా నుంచి ముడిచమురు కొనాలని భారత్ నిర్ణయం తీసుకుంది. ఇది భారత్ స్వతంత్ర విదేశీ విధానాన్నీ, దాని వ్యూహాత్మక స్వయంప్రతిపత్తినీ సూచిస్తుందని వీరు చెబుతున్నారు.ఇది పరిస్థితిని కృత్రిమంగా అంచనా వేయడమే తప్ప మరేమీ కాదు. భారత్ ఒకటిన్నర దశాబ్దం క్రితం అమెరికాతో వ్యూహాత్మక పొత్తు కుదుర్చుకుంది. రక్షణ సహకార ఒప్పందం దీంట్లో కీలకమైనది. మోదీ ప్రభుత్వ హయాంలో 2016లో లాజిస్టిక్స్ అగ్రిమెంట్స్ (లెమోవా), 2018లో సమ్మిళిత కమ్యూనికేషన్ నెట్‌వర్క్ (కోమ్‌కాసా), 2020లో బేసిక్ ఎక్స్‌చేంజ్ అండ్ కోఆపరేషన్ అగ్రిమెంట్ (బెకా) అనే మూడు మౌలిక ఒప్పందాలను అమెరికాతో కుదుర్చుకున్నారు. అమెరికా తన అత్యంత సన్నిహిత మిత్ర దేశాలతో సైనిక ఒప్పందాలు కుదుర్చుకోవడంతో ఇవి సమానం. అలాగే జపాన్, ఆస్ట్రేలియాలతో అమెరికా కుదుర్చుకున్న ఇండో–పసిఫిక్ వ్యూహంలో భాగమైన క్వాడ్ దేశాల కూటమిలో భారత్ కూడా భాగమైంది. 2020 జూన్‌లో లదాఖ్‌లో వాస్తవాధీన రేఖ వద్ద చోటుచేసుకున్న ఘర్షణలకంటే ముందుగానే క్వాడ్ కూటమిలో భారత్ చేరిందని గుర్తుంచుకోవాలి. అలాగే భారత్, అమెరికా రెండు దేశాల మధ్య రక్షణ, విదేశీ వ్యవహారాల శాఖలతో కూడిన 2ం2 మంత్రిత్వ చర్చల వేదిక కూడా 2018 సెప్టెంబర్‌లో ఏర్పడి రెగ్యు లర్‌గా సమావేశాలు జరుపుకొంటున్న విషయమూ తెలిసిందే.అమెరికాతో ఈ విధమైన సామీప్యత పెరుగుతూ వస్తున్న పరిస్థి తుల మధ్యనే ఉక్రెయిన్‌పై భారత్ వైఖరిని చూడాలి. నాటో కూటమి వెలుపల తన ప్రధాన పొత్తుదారైన భారత్... రష్యా వ్యతిరేక బృందంలో చేరనందుకు అమెరికా సంతోషంగా అయితే లేదు. క్వాడ్ భాగస్వాములైన ఆస్ట్రేలియా, జపాన్ తనతో పూర్తిగా ఏకీభవిస్తున్నప్పటికీ భారత్ మాత్రం కాస్త తేడాగా ఉంటోందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వ్యాఖ్యానించారు. అందుకే అమెరికా, యూరోపియన్ యూనియన్‌లు రష్యా నుంచి చమురు కొనుగోలు చేయకుండా విధించిన ఆంక్షలను భారత్ కూడా పాటించాలంటూ అమెరికా ఒత్తిడి పెంచుతోంది. ప్రత్యేకించి చమురు వాణిజ్యం కోసం రూపీ–రూబుల్ మార్పిడిని భారత్, రష్యా అమలు చేస్తాయని వస్తున్న వార్తల పట్ల అమెరికా ఆందోళన వ్యక్తం చేస్తోంది.అమెరికా జాతీయ భద్రత డిప్యూటీ సెక్రటరీ దిలీప్ సింగ్ ఢిల్లీని సందర్శించి రష్యాకు వ్యతిరేకంగా ఆంక్షలను ధిక్కరించడానికి భారత్ ఎలాంటి ప్రయత్నాలు చేసినా పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందంటూ అమెరికా వైఖరిని వివరించి వెళ్లారు. అయితే యూరోపియన్ దేశాలు ఇప్పటికీ భారీ మొత్తంలో రష్యా నుంచి చమురు, సహజవాయువును కొంటూనే ఉన్నాయని భారత్ గుర్తు చేసింది. ఏప్రిల్ 12న భారత్, అమెరికా మధ్య 2ం2 మంత్రుల సమావేశం జరగడానికి కొద్ది గంటల ముందు మోదీతో బైడెన్ వర్చువల్ భేటీలో పాల్గొంటూ, రష్యా నుంచి మరింతగా చమురు దిగుమతి చేసుకోవడం భారత్‌కు ప్రయోజనకరం కాదని మరోసారి చెప్పారు. భారత రక్షణ, విదేశీ వ్యవహారాల మంత్రులు వాషింగ్టన్ సందర్శించినప్పుడు భారత్‌ను ఒత్తిడికి గురిచేయడానికి అమెరికా చేసిన ప్రయత్నాలను కూడా ఈ కోణంలోనే చూడాలి. భారత రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, అమెరికా రక్షణ శాఖ కార్యదర్శి లాయిడ్ ఆస్టిన్ మధ్య జరిగిన భేటీలో ద్వైపాక్షిక రక్షణ సహకారాన్ని ముందుకు తీసుకుపోవడంపై అవలంబించాల్సిన మార్గాల గురించి చర్చించారు. రెండు దేశాల రక్షణ పరిశ్రమల మధ్య సన్నిహిత సహకారం ఉంటుందని ఈ భేటీ తర్వాత ఇరుదేశాల మంత్రులు చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. రష్యన్ మిలటరీ సరఫరాలు, విడి భాగాలపై ఆధారపడటాన్ని అర్థం చేసుకోవాలని భారత్ అభ్యర్థించగా, ఈ సందర్భాన్ని ఉపయోగించుకుని అమెరికన్ ఆయుధాలను, రక్షణ సామగ్రిని మరింతగా భారత్ కొనుగోలు చేయాలని అమెరికా ప్రతిపాదించింది.ఇరుదేశాల మధ్య 2ం2 మంత్రిత్వ స్థాయి చర్చల తర్వాత అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ మాట్లాడుతూ, రష్యా నుంచి ఎస్–400 మిస్సైల్ సిస్టమ్‌ను కొనుగోలు చేసినందుకు భారత్‌పై ఆంక్షలు విధించడం గురించి ఇంకా నిర్ణయించుకోలేదని చెప్పారు. అయితే లాజిస్టిక్స్ ఒప్పందం మేరకు భారత్ యుద్ధ ఓడలకు సంబంధించి నిర్వహణ, మరమ్మతు, ఓవర్ హాల్ ఫెసిలిటీని నెలకొల్పాలని కూడా అమెరికా భావిస్తోంది. కాబట్టి ఎరవేస్తూ కర్ర పెత్తనం చేసే విధానాన్ని అమెరికా కొనసాగిస్తోంది. రష్యా నుంచి సైనిక సామగ్రిని కొనుగోలు చేయడాన్ని భారత్ కొనసాగిస్తే ఆంక్షలు విధిస్తామని బెదిరిస్తూనే తన వద్ద నుంచి ఆయుధ వ్యవస్థలను కొను గోలు చేస్తే ప్రోత్సాహకాలు కూడా అందిస్తామని అమెరికా అన్యా పదేశంగా చెబుతూ వస్తోంది.బైడెన్‌తో తన భేటీ సందర్భంగా అమెరికాకు నచ్చజెప్పడానికి మోదీ ప్రయత్నించారు. మనం సహజసిద్ధ భాగస్వాములమనీ, గత కొన్ని సంవత్సరాలుగా ఇరుదేశాలూ ఎంతో పురోగతి సాధించాయనీ, పదేళ్ల క్రితం ఇలాంటిది సాధ్యమవుతుందని ఊహించడానికి కూడా కష్టమయ్యేదనీ మోదీ చెప్పుకొచ్చారు. ఉక్రెయిన్ ఎపిసోడ్ జరుగు తున్నప్పటికీ, అమెరికాతో పొత్తు కొనసాగుతున్నందున భారత్ తనదైన స్వతంత్ర విదేశీ విధానాన్నీ, వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తినీ అవలంబిస్తుందనటానికి ఎలాంటి ఆస్కారమూ లేదని దీన్నిబట్టి స్పష్టమవుతోంది.పాశ్చాత్య సైనిక కూటమి నాటో అధినేతగా అమెరికాకు తన మిత్రదేశాలతో సందర్భానుసారం విభేదాలు పుట్టుకొస్తుంటాయి. ఉదాహరణకు టర్కీని చూద్దాం. సిరియా వంటి కీలక అంశాలపై అమెరికాకు వ్యతిరేక వైఖరిని టర్కీ చేపడుతుంటుంది. అమెరికా ఆకాంక్షలకు వ్యతిరేకంగా నోర్డ్ స్ట్రీమ్–2 గ్యాస్ పైప్‌లైన్ నిర్మాణం చేపట్టే లక్ష్యంతో జర్మనీ ముందుకెళ్లింది. ఉక్రెయిన్‌పై రష్యన్ సైనిక దాడి ప్రారంభమయ్యాక ఈ ఒప్పందం ముగిసిపోయిందనుకోండి!రష్యాతో భారత్ లింకును బలహీనపర్చడానికి అమెరికా తన వంతు ఒత్తిడిని కొనసాగిస్తూ ఉంటుంది. దీనికోసం అది చైనా కార్డును కూడా ప్రయోగిస్తుంది. సరిహద్దు సమస్యలో భారత్ వైపున అమెరికా నిలుస్తుందని అమెరికా రక్షణ మంత్రి ఆస్టిన్ పేర్కొన్నారు. మోదీ– బైడెన్ భేటీ తర్వాత చేసిన అధికారిక ప్రకటనలో, రష్యా–చైనా మధ్య అనుసంధానం భారత్‌పై ప్రభావం చూపుతుందని అమెరికా సన్నాయి నొక్కులు నొక్కింది. భారత్‌పై ఒత్తిడి పెట్టడానికి అమెరికా ఈ పద్ధతులను అవలంబిస్తూనే ఉంటుంది. ఇండో–పసిఫిక్ వ్యూహానికి భారత్‌ని సన్నిహితం చేయడం, భారత్‌కు కీలక సైనిక సామగ్రిని అమ్మే ప్రధాన సరఫరాదారుగా తాను మారడమే అమెరికా ప్రధాన లక్ష్యం.ఉక్రెయిన్ ఘర్షణపై రష్యాకు వ్యతిరేకంగా అమెరికా దూకుడు వైఖరి, ఇండో–పసిఫిక్ వ్యూహం రెండూ పరస్పర సంబంధంలో ఉంటున్నాయి. తన ప్రాభవం పతనమవుతున్న నేపథ్యంలో ప్రపంచాధిపత్యాన్ని ఎలాగోలా నిలుపుకోవడానికి అమెరికా చేస్తున్న ప్రయత్నాల్లో ఇవి రెండూ భాగం. అమెరికా అంతిమ లక్ష్యం చైనాయే కాబట్టి ఈ ప్రాజెక్టులో భారత్ పాత్ర కీలకం. ఉక్రెయిన్ ఘర్షణలో రష్యాతో ఎలా వ్యవహరించాలనే సమస్య ఉన్నప్పటికీ, భారత్‌ను తన విధేయ భాగస్వామిగా అమెరికా కొనసాగిస్తూనే ఉంటుంది. అమెరికా మొత్తం పథకంలో ఇది అతి చిన్న చికాకు మాత్రమే.

## బోరిస్ యాత్ర



బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ తన భారత పర్యటన స్వదేశంలో ఇంత వివాదాస్పదం అవుతుందని ఊహించి ఉండరు. పార్టీ గేట్ వ్యవహారంలో నిండామునిగిన బోరిస్ ఆ ఉక్కపోత భరించలేక ఉపశమనం కోసం భారత్ వెళ్ళారని విమర్శించినవారికి, ఇప్పుడు మరో రాజకీయాస్త్రం దొరికింది. బోరిస్ భారత్‌లో చేసిన 'జేసీబీ' విన్యాసాలను బ్రిటన్ మీడియా తప్పుబడుతున్నది. బ్రిటిష్ ప్రధానిగా ఉంటూ, అక్కడ నీ చర్యలూ చేష్టలతో తప్పుడు సందేశాలు ఇస్తే ఎలా? అని పత్రికలు విమర్శిస్తున్నాయి.నాలుగు మంచిమాటలు మాట్లాడి, వ్యాపార ఒప్పందాలు చేసుకుపోవాలన్న లక్ష్యంతో వచ్చారు కనుక బోరిస్ నుంచి విమర్శలు, విశ్లేషణలవంటివేమీ ఎవరూ ఆశించలేదు. ఆయన వ్యవహరణ కూడా అందుకు తగిననట్టుగానే ఉన్నది. జేసీబీ ఫ్యాక్టరీ సందర్శన, ఆరంభోత్సవం కూడా ఎంతో ముందుగా నిర్ణయించుకున్నదే. కానీ, ఆయన అహ్మదాబాద్‌లో అడుగుపెట్టడానికి ముందురోజు భారతదేశ రాజధానిలో కొన్ని కీలక ఘటనలు చోటుచేసుకున్నాయి. పాలకుల ఆదేశాల మేరకు అధికారులు జహంగీర్‌పురి ప్రాంతంలోకి అరడజను జేసీబీలను ఉపయోగించి ప్రధానంగా మైనారిటీలకు చెందిన దుకాణాలను, ఇళ్ళను, మసీదు గేటునూ కూల్చివేశారు. ఆ ఆదేశాలు ఇచ్చిన ఢిల్లీ మునిసిపాలిటీ మోదీ పార్టీ పాలనలో ఉన్నదనీ, అక్రమ నిర్మాణాలన్న పేరిట యూపీ, మధ్యప్రదేశ్, గుజరాత్ వంటి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కొద్దివారాలుగా ఈ తరహా కూల్చివేతల వ్యవహారం నడుస్తున్నదనీ, రహస్య ఎజెండా ఇదీ అంటూ బ్రిటన్ ప్రధానికి ఆయన సలహాదారులు చెప్పి ఉంటే బాగుండేది. సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతరుచేస్తూ కొన్ని గంటలపాటు జేసీబీలు దూకుడుగా వ్యవహరించాయని తెలిసివుంటే, బోరిస్ కాస్తంత అదుపులో ఉండేవారేమో. జేసీబీ సంస్థ అధినేత లార్డ్ బాంఫోర్డ్ టోరీ పార్టీకి అత్యంత ఆప్తుడు కనుక కార్యక్రమం ఆగదు కానీ, పాత సినిమా హీరోలాగా బోరిస్ అక్కడ విన్యాసాలు చేసేవారు కాదేమో.ఉక్రెయిస్ విషయంలో ఆయన భారతదేశాన్ని అంత బలంగా వెనకేసుకురావడం కూడా చాలామందికి ఆశ్చర్యం కలిగిస్తోంది. అమెరికా మాటకీ, చర్యకీ వంతపాడుతూ ప్రపంచానికి హెచ్చరికలు చేసే బ్రిటన్ ఇప్పుడు ఉక్రెయిన్ యుద్ధంలో భారతదేశం రష్యావైపు ఉన్నప్పటికీ పల్లెత్తుమాట అనకుండా మంచిమాటలతో సరిపెట్టడం గమనించాలి. పుతిన్‌తో మోదీ పలుమార్లు మాట్లాడి రష్యాకు బుద్ధి చెప్పారంటూ జాన్సన్ ప్రశంసించడం విచిత్రం. రష్యాకు పరోక్షంగా కూడా సహకరించడానికి వీల్లేదన్న అమెరికా ఆదేశాలను భారత్ బేఖాతరు చేస్తున్నప్పటికీ పలు ఒప్పందాలకు సిద్ధపడటమూ విశేషమే. బ్రెగ్జిట్ అనంతర బ్రిటన్ ఆర్థిక కష్టాల్లో ఉన్న విషయం తెలిసిందే. భారత్ వంటి భారీ మార్కెట్ ఉన్న దేశాలతో వ్యాపార ఒప్పందాలు కుదుర్చుకోవడం దానికి అత్యంత అవసరం. ఉభయదేశాల మధ్యా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం మరో విడత చర్చల అనంతరం దీపావళికల్లా ఖరారవుతుందని అంటున్నారు. ఆర్థిక, వ్యాపార, వాణిజ్యాల్లో బ్రిటన్ మనమీద ఆధారపడి వున్నందున ఉపాధులు, వీసాల విషయంలో దానిని మరింత దారికితెచ్చేందుకు భారత్ ప్రయత్నిస్తున్నది.2019లో బ్రిటన్ ప్రధాని అయిన బోరిస్ భారత్‌లో పర్యటనకు పలుమార్లు సంకల్పించినా, తరువాత కరోనా మహమ్మారి వల్ల కనీసం రెండుసార్లు వాయిదావేయక తప్పలేదు. బోరిస్ మాజీ భార్య ప్రముఖ రచయిత కుష్వంత్ సింగ్ సమీప బంధువని అంటారు. ఈ పర్యటనలో తనకు ఘన స్వాగతసత్కారాలు దక్కినందుకు బోరిస్ పరమానందభరితుడైనాడు. తన పర్యటన యావత్తూ మోదీనీ, దేశాన్నీ ప్రశంసలతో ముంచెత్తుతూ ముగించేశారు. కానీ, నట్టింట్లో పార్టీగేట్ వ్యవహారం నానాటికీ మరింత బిగుసుకుంటూ ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. గత లాక్‌డౌన్ కాలంలో నిబంధనలను బేఖాతరుచేసి సన్నిహిత మిత్రులతోనూ, పార్టీ నేతలతోనూ ఆయన మూడుపర్యాయాలు విందువినోదాల్లో పాల్గొన్నారన్నది అభియోగం. అది నిజం కాదని నిండుసభలో అబద్ధం ఆడిన నేరం ఆయనను వెంటాడుతున్నది. ఇప్పుడు ఏర్పడిన హౌస్ కమిటీ ఆయనను దోషిగా నిర్ధారిస్తే పదవినుంచి తప్పుకోవలసి వస్తుంది. నాలుగుదశాబ్దాల క్రితం లేబర్ పార్టీ ప్రధాని జేమ్స్ కాల్‌హాన్ మాత్రమే భారత పర్యటనలో భాగంగా గుజరాత్ సందర్శించారట. వెనక్కువెళ్ళిన కొద్దినెలల్లోనే ఆయన పదవిపోగొట్టుకున్న విషయాన్ని కొందరు ఇప్పుడు గుర్తుచేసుకుంటున్నారు.

# హరితహారంలో నిర్లక్ష్యం చేయరాదు

## ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక అధికారి ప్రియాంక వర్గీస్




వికారాబాద్ బ్యూరో 26 ఏప్రిల్ ప్రజాపాలన : వచ్చే హరితహారంలో డ్రై వికారాబాద్ ను గ్రీన్ వికారాబాద్ గా మార్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక అధికారి ప్రియాంక వర్గీస్ అన్నారు. మంగళవారం 2022-23 సంవత్సరానికి గాను హరితహారంలో జిల్లాలో చేపట్టాల్సిన పనులపై ఓ.ఎస్.డి (హరితహారం) జిల్లా కలెక్టర్ నిఖిలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ.ఎన్.డి ప్రియాంక వర్గీస్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రాధాన్యత ఇచ్చే హరితహారం కార్యక్రమాన్ని నిర్లక్ష్యం వహించకుండా ప్రతి గ్రామ్మాన్ని వచ్చదనంతో తీర్చిదిద్దాలని అన్నారు. జిల్లాలో జూన్ మాసంలో చేపట్టే హరితహారం కార్యక్రమంలో జిల్లా సరిహద్దు మొదలుకొని రోడ్లకు ఇరువైపులా పెద్ద మొత్తంలో మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టాల్లన్నారు. ఆర్ %డ% బి రోడ్ల మొదలుకొని గ్రామాలకు వెళ్లే అనుసంధాన రోడ్లకు ఇరువైపులా స్థలాలను దృష్టిలో పెట్టుకొని అవసరమున్న ప్రదేశాల్లో రెండు వరుసలు వచ్చేలా మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రోడ్లకు ఇరువైపుల మొక్కలు నాటేందుకు వీలుగా ఎన్ని మొక్కలు అవసరపడుతాయో అంచనాలను తయారుచేసి నివేదికలు సమర్పించాలని అధికారులకు సూచించారు. మొక్కలు సరిపోని పక్షంలో హెచ్ఎండిఎ నుండి అందించేందుకు చర్యలు తీసుకుంటానని ఆమె అన్నారు. రోడ్లకు ఇరువైపుల గుల్మోహర్, టేకమా, పగోడా, బాబునియ వంటి మొక్కలను నాటాలని సూచించారు. జిల్లాలోని 4 మునిసిపాలిటీలకు కావలసిన మొక్కల వివరాల నివేదికలను సంబంధింత అధికారులు రెండు రోజుల్లో ప్రణాళికలు సిద్ధం చేసి పంపాలని ఆదేశించారు. వివిధ ప్రభుత్వ , ప్రైవేట్ సంస్థల్లో కూడా మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామపంచాయతీ పరిధిలోగల పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడంతో పాటు గోడలపైన మంచి మంచి కొటేషన్స్, బొమ్మలు వేయించాలని సూచించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఇది నా ఊరు అని పని చేస్తే ఏదైనా సాధ్యపడుతుందని ఆమె అన్నారు. హరితహారం కింద చేపడుతున్న పనులను అటవీ శాఖాధికారులు క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లాలో గల 566 నర్సరీలను సందర్శించే ముందు రోజు గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి సమాచారం అందించాలని అటవీ శాఖాధికారులను ఆదేశించారు. నర్సరీ ఇంచార్జి అధికారుల జాబితాలను గ్రామపంచాయతీలకు పంపాలని, అధికారి పేరును పంచాయితీ బోర్డులో ప్రదర్శించాలని తెలిపారు. మొక్కల సంరక్షణ కొరకు ఏర్పాటు చేసిన జాలీలు విరిగిపోవడం , కింద పడిపోవడం జరిగాయని వాటిని ఎప్పటికప్పు సరిచేసుకోవాలని తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో ఎక్కువ స్థలం ఉంటే యుకాలాస్ మొక్కలు నాటినట్లు అయితే గ్రామపంచాయతీకి ఆదాయం చేకూరుతుందని వీటికి స్థలాలను గుర్తించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఒకరు ఒక మొక్క నాటాలని లేదా మొక్కను దత్తత తీసుకునేలా అదేవిదంగా అట్టి మొక్కకు పిల్లల పేర్లు పెట్టె విదంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మనసుపెట్టి మనస్ఫూర్తిగా పనిచేస్తే సమాజానికి మంచి పని చేసినవారు అవుతారని ఆమె అన్నారు. హరితహారంలో భాగంగా లక్ష్యాలను అధిగమించి బాగా పనిచేసినవారిని ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ఎంపిక చేసి అవార్డులను అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ , డీఆర్డీవో కృష్ణన్ , జడ్పి సీఇఓ జానకి రెడ్డి , జిల్లా అటవీ అధికారి వేణుమాధవ్, జిల్లా పంచాయతీ అధికారి మల్లా రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ విమల, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, జిల్లా విద్యాశాఖాధికారి రేణుక, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీఓ లు , ఎంపీఓ లు, ఏపీవో లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి మేయర్ జక్క వెంకట్ రెడ్డి కార్పొరేటర్లు



మేడిపల్లి, ఏప్రిల్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ముస్లిం సహోదరుల కోసం ఎం కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్మిక %డ%ఉపాధి కల్పనా శాఖా మంత్రి చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్,కార్పొరేటర్లు హరీశంకర్ రెడ్డి, మద్ది యుగంధర్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు పప్పుల అంజి రెడ్డి, బండారు రవీందర్, బొడిగె కృష్ణ, జావీద్ ఖాన్, కో అప్షన్ సభ్యులు సేక్ ఇర్ఫాన్, ముస్లిం సోదరులు, నాయకులు పాల్గొన్నారు.

## లే అవుట్ "గ్రీన్ బెల్ట్" ప్లాట్లని రక్షించాలి: సిపిఎం



పాలేరు ఏప్రిల్ 26 ప్రజాపాలన ప్రతినిధి :నేలకొండపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ,లే అవుట్ "గ్రీన్ బెల్ట్" ప్లాట్లని రక్షించాలని ఇతరుల అక్రమాలకు గురవుతున్నట్లు తెలిసినందుకు ఆ పాటలను రక్షించి అక్రమార్కులపై తగిన చర్య తీసుకోవాలని. సిపియం నేలకొండపల్లి కమిటీ ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండల అభివృద్ధి అధికారి శ్రీ జమలారెడ్డి, కి వినతిపత్రం అందిస్తున్న సిపిఎం మండల కార్యదర్శి కే వి రామిరెడ్డి, టౌన్ కార్యదర్శి మందడపు మురళీకృష్ణ, మండల కమిటీ సభ్యులు యరదేశి నరసింహారావు,

## చేగొమ్మ సొసైటీ ఆధ్వర్యంలో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఇంటూరి శేఖర్..



పాలేరు ఏప్రిల్ 26 ప్రజాపాలన ప్రతినిధి :కూసుమంచి మండల పరిధిలోని ముత్యాలగూడెం. చేగొమ్మ సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను. జిల్లా డి సి సి బి డైరెక్టర్ మరియు సొసైటీ చైర్మన్ ఇంటూరి శేఖర్, ఆధ్వర్యంలో మంగళవారం చేగొమ్మ %డ%ముత్యాలగూడెం సెంటర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమునకు సొసైటీ డైరెక్టర్లు శ్రీ మల్లిడి వెంకటేశ్వర్రావు ఆతుకూరి వెంకన్న గోపగాని ముత్తెషం కొండ వెంకన్న తాళ్లూరి వెంకటేశ్వర్రావు ఎంపీటీసీ ఉడుగు జ్యోతి మరియు రైతులు %డ%సంఘ సీఈఓ %డ%సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎంతమంది పీకేలొచ్చిన.. రాబోయేది బీజేపీ ప్రభుత్వమే: విజయశాంతి

హైదరాబాద్: రాష్ట్రంలో ఎంతమంది పీకేలు వచ్చినా ఏమీ చెయలేరని.. వచ్చే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని బీజేపీ నేత విజయశాంతి వ్యాఖ్యానించారు. మంగళవారం సోషల్ మీడియాలో రాములమ్మ ఈ మేరకు స్పందించారు. ఆ పోస్టును యథాతధంగా ఇస్తున్నాం. "ఎన్నికల తర్వాత కేసీఆర్ అమెరికాకు బిస్తరు సర్దే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి గడ్డపైనా కాషాయ జెండా ఎగరడం ఖాయం. ప్రజలు మమ్మల్ని ఆశీర్వదిస్తుంటే టీఆర్ఎస్‌కు భయమేస్తోంది. కాంగ్రెస్‌లో ఎవరూ గెలవరు... గెలిచినా ఆ పార్టీలో ఉండరు. టీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒక్కటే. 'పీకే టిఫిన్ ప్రగతిభవన్‌లో... లంచ్ ఢిల్లీ ఏఐసీసీ ఆఫీసులో చేస్తున్నారు. టీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసే పోటీ చేస్తాయి. రెండు పార్టీలు ఒప్పందం కుదుర్చుకున్నది వాస్తవం. టీఆర్ఎస్‌ను ఎదుర్కునేది బీజేపీ ఒక్కటే. ఒకప్పుడు 2 ఎంపీ స్థానాలున్న బీజేపీ ఇప్పుడు దేశాన్ని ఏలుతోంది. ప్రస్తుతం ముగ్గురు ఎమ్మెల్యేలతో రాష్ట్రంలో ఉన్నాం. త్వరలో రాష్ట్రాన్ని ఏలుతాం. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాలి. గ్రామాలకు నిధులిచ్చేది కేంద్ర ప్రభుత్వమే. ప్రతి పైసా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇస్తుంటే... అవి ప్రజలకు దక్కకుండా టీఆర్ఎస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది.

# కాంగ్రెస్ పార్టీకి 70 సీట్లు ఖాయం

### మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ బ్యూరో 26 ఏప్రిల్ ప్రజాపాలన : రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 70 సీట్లలో గెలవనున్నామని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ జోస్యం చెప్పారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సాకేత్ నగర్ లోగల మాజీ మంత్రి స్వగృహంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ మే 6, 7వ తేదీలలో రైతు సంఘర్షణ సమావేశాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారని పేర్కొన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి 8000 మంది రైతులు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతవరకు పూర్తిగా రుణమాఫీ చేయలేదని విమర్శించారు. రైతుబంధు 2 ఎకరాల లోపు వారికే సిఎం కెసిఆర్ వర్తింపజేస్తున్నాడని దెప్పిపొడిచారు. ప్రస్తుతం ఎరువుల ధరలు ఆకాశాన్ని అంటే విధంగా 1250 రూపాయలకు చేరిందని విమర్శించారు. డ్వాక్రా మహిళలకు జీరో పర్సెంటేజ్ వడ్డీకి రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. టిపిసిసి అధ్యక్షులు నిరుద్యోగ యువతతో సమావేశం కానున్నారని వివరించారు. ప్రభుత్వ వ్యతిరేక కాంగ్రెస్ పార్టీ గెలుపుకు పునాదిగా మారుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు టి రామ్మోహన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మైపాల్ రెడ్డి మాజీ పిఎసిఎస్ చైర్మన్ కిషన్ నాయక్ దారూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి బ్లాక్ అధ్యక్షుడు అనంత రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ చామల రఘుపతి రెడ్డి ఎర్రవల్లి జాఫర్ రెడ్యా నాయక్ అవుటి రాజశేఖర్ నర్సింలు రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ కేవైసీ, బ్యాంక్ అకౌంట్ కి ఆధార్ అనుసంధానం తప్పనిసరి: మండల వ్యవసాయ అధికారి అబ్బూరి శరత్ బాబు



బోనకల్, ఏప్రిల్ 26 ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం రైతుల కొరకు ఎన్నో రకాల పథకాలు అందిస్తుందని, అన్నదాతల కోసం కొన్ని స్కీములు అందుబాటులోకి వచ్చాయని, వీటిలో పీఎం కిసాన్ స్కీం అనేది ముఖ్యమైనదని బోనకల్ మండల వ్యవసాయ అధికారి అబ్బూరి శరత్ బాబు అన్నారు. పి ఎం కిసాన్ నగదు తమ ఖాతాలో జమ కావాలంటే ఆధార్ అనుసంధానం తప్పనిసరి అని, కావున తమ బ్యాంకు ఖాతాను ఆధార్ నెంబర్ తో అనుసంధానం చేసుకోవాలని ఆన్నారు. రైతులు ఎక్కడైతే పీఎం కిసాన్ జమ చేయ దలచిన బ్యాంకు కి వెళ్లి ఆధార్ అనుసంధానం చేసుకోవాలని, పీఎం కిసాన్ ఈ కేవైసీ ధృవీకరణను రైతులు యాప్ ద్వారా గాని, పీ ఎమ్ కిసాన్ పోర్టల్ లో కానీ ఉచితంగా చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఈవిధంగా చేసుకుంటే ఫోన్ ద్వారా ఓటిపి వెళ్తుంది కావున రైతులు మీ మొబైల్ ఫోన్ ని ఖచ్చితంగా దగ్గర ఉంచుకోవాలని, లేదా కామన్ సర్వీస్ సెంటర్ లలో బయోమెట్రిక్ ద్వారా ఈ కేవైసీ పూర్తి చేసుకోవచ్చునని, అందువలన ఈ కేవైసీ ఆధార్ అనుసంధానం మే 31లోగా పూర్తి చేసుకోవాలని లేనియెడల పీఎం కిసాన్ నగదు తమ ఖాతాలో జమ కాదని, రైతులందరూ ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి రైతులను కోరారు.

# పట్టణ ప్రగతి కన్నా పల్లె ప్రగతి బాగుంది

### ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక అధికారి ప్రియాంక వర్గీస్



వికారాబాద్ బ్యూరో 26 ఏప్రిల్ ప్రజా పాలన : ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక అధికారి ప్రియాంక వర్గీస్ వికారాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి మున్సిపల్, ఫారెస్ట్, గ్రామ పంచాయతీలలోని నర్సరీలను పరిశీలించారు. పట్టణ ప్రగతి కన్నా పల్లె ప్రగతి బాగుందని నారాయణపూర్ నర్సరీ, పల్లె ప్రకృతి వనాన్ని చూసిన పిదప చామత్కరించారు. వికారాబాద్ ఫారెస్ట్ సెంట్రల్ నర్సరీని చూసి సంతృప్తి వ్యక్తపరిచారు. జిల్లాలోని అందరు గ్రామ కార్యదర్శులను పిలిపించి నర్సరీ నిర్వహణ పట్ల శిక్షణ ఇవ్వాలని ఫారెస్ట్ అధికారిని కోరారు. ఫారెస్ట్ నర్సరీలో ఉన్న పెద్ద పెద్ద మొక్కలను వికారాబాద్ పట్టణంలో అవెన్యూ ప్లాంటేషన్ క్రింద నటించాలన్నారు. అనంతగిరి నర్సరీని అర్బన్ పార్క్ క్రింద అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ కు సూచించారు. నారాయణపూర్ నర్సరీ, పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించి సంతోషం వ్యక్తపరిచారు. నర్సరీ వన సేవకురాలు కిష్టమ్మ సేవలను ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. ఆమెను పూల బొకేతో సన్మానించారు. కద్చర్లగుట్ట మున్సిపల్ నర్సరీ నిర్వహణలో అలసత్వం వహించరాదని, నర్సరీలో కలుపు మొక్కలను వెంటనే తొలగించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నర్సరీల నిర్వహణ కొరకు పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తున్నదని, క్షేత్ర స్థాయిలో సిబ్బంది పూర్తి శ్రద్ధతో పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిఖిల, జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్, డిఆర్డిఓ కృష్ణన్, జిల్లా ఫారెస్ట్ అధికారి వేణుమాధవ్, జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, డీపీవో మల్లారెడ్డి, ఎంపీపీ చంద్రకళ, ఎంపీడీఓ సత్తయ్య, ఎంపిఒ నాగరాజు, కార్యదర్శి వెంకటేష్ స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి బోనాల జాతర

### హాజరైన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్.కె.సంజయ్ కుమార్



రాయికల్, ఏప్రిల్ 26( ప్రజా పాలన ప్రతినిధి): రాయికల్ పట్టణ కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి పట్నాలు మరియు బోనాల జాతర మహోత్సవానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్. సంజయ్ కుమార్ హాజరై ఎల్లమ్మ దేవి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి దయవల్ల అందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని,మంచి వర్షాలను ఇవ్వాలని కరోనా వంటి రోగాలు రావద్దని అన్నారు. రాయికల్ ను గ్రామం నుండి మున్సిపల్ గా మార్చామని పట్టణంలో రోడ్లు ,డివైడర్లు, పారిశుద్ధ్య కోసం నూతన వాహనాలు కొనుగోలు చేశామని ,పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్ గామార్చుతామని వేసవి కాలంలో సైతం చెరువు నిండుకుండలా తలపిస్తుందని, పట్టణంలో సీసీ కెమెరా లను అమర్చామనీ ఇలా అనేక అభివృద్ధి పనులు చేపట్టామని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దయ వల్ల మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు, ఎంపీపీ సంధ్యారాణి సురేంద్ర నాయక్ ,ఏఎంసీ చైర్మన్ రాజారెడ్డి, రాయికల్ పట్టణ వార్డు కౌన్సిలర్ లు టిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ మోర రామ్మూర్తి టిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఏ లిగేటీ అనిల్ కుమార్ టిఆర్ఎస్ నాయకులు గౌడ సంఘం అధ్యక్షులు , సంఘ సభ్యులు,నాయకులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యలను పరిష్కరించాలని వినతి



వేడివల్లి, ఏప్రిల్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) బీజేపీ ఆధ్వర్యంలో మంచి నీటి సమస్యలను పరిష్కరించాలని ఖైరతాబాద్లోని జలమండలి కార్యాలయం వద్ద కార్పొరేటర్లు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి పరిధిలోని డివిజన్లలో మంచినీటి సమస్య చాలా అధ్వానంగా ఉందని, జలమండలి కమిషనర్ దానకిషోర్ కు తెలుపుదామని కార్పొరేటర్లు వెళితే కమీషనర్ లేకపోవడం చాలా దురదృష్టకరమని తెలిపారు. డివిజన్లలో ప్రధాన సమస్యలు మంచినీటిలో మురుగునీరు కలవడం, అండర్ గ్రౌండ్ డ్రైనేజి సమస్యచాలా తీవ్రంగా ఉందని, మంచినీళ్లు చాలా తక్కువగా రావడం, వచ్చిన ప్రెజర్ రాకపోవడం వంటి ప్రజల సమస్యలను కమిషనర్ దాన కిషోర్ కు తెలియ పరచుటకు వస్తే కమిషనర్ లేకపోవడం విచారకరమని, ఇప్పటికైన అధికార యంత్రాగం ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు సరఫరా చేసే విధంగా కమిషనర్ చర్యలు చేపట్టాలని జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సత్యనారాయణకు హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరిష్, రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు వినతి పత్రం అందజేశారు.

## పిడుగుపాటుకు పశువులు మృతి



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి ఏప్రిల్ 26:వికారాబాద్ జిల్లా,కొడంగల్ మండలంపర్సాపూర్ గ్రామంలో నిన్న రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన బారి వర్షం సందర్భంగా పిడుగు పాటుకు గుర్రై పొలం దగ్గర చాకలి బనంతు యొక్క ఎద్దు,చాకలి వెంకటమ్మ కు చెందిన ఆవు మరియు గ్రామంలో గొల్ల బిచప్ప ఇంటి దగ్గర ఒక బర్రె చనిపోవడం జరిగింది. ఈ విషయం గ్రామ సర్పంచ్ సయ్యద్ అంజద్ పశువైద్య అధికారులకు సమాచారం అందచేయడంతో పశు వైద్య అధికారులు డాక్టర్ అతిరామ్,డాక్టర్ పరమేష్,వెంకటేష్,రాకేష్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు.జాతీయ విపత్తు నిధుల తో అయొక్క రైతులకు ఆర్థిక సహాయం చేయాలని గౌరవ శాసనసభ్యులు పట్నం నరేంధర్ రెడ్డి గారు మరియు ఎంపీపీ శ్రీ ముద్దప్ప దేశ్ముక్ గారు బాధితులకు న్యాయం చేయాలని ఫోన్లో అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులు ఆర్థిక సహాయం కొరకు కలెక్టర్ గార్కి నివేదిక పంపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు అధికారులు సలహాలు సూచనలు అందించారు.

## మహబూబ్‌నగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు జితేంద్ర రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు



ప్రజాపాలన (ఏప్రిల్ 26) శేరిలింగంపల్లి /న్యూస్ : మహబూబ్నగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు, గౌరవనీయులు శ్రీ జితేందర్ రెడ్డి గారి పుట్టిరోజు సందర్భంగా జూబ్లీ హిల్స్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శల్వవాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర బిజెపి నాయకులు రవి కుమార్ యాదవ్ గారు మరియు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి గారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ కంటెస్టెంట్ కార్పొరేటర్ రాఘవేంద్ర రావు గారు ,బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్ గారు, శెరిలింగంపల్లి మహిళా మోర్చా కన్వీనర్ పద్మ గారు, కొండాపూర్ బీజేపీ డివిజన్ ప్రెసిడెంట్ అంజినయాలు, గచ్చిబౌలి డివిజన్ వైస్ ప్రెసిడెంట్,తిరుపతి గారు సీనియర్ నాయకులు, సీతరామరాజు, పృథ్వి, శ్రీనివాస్ యాదవ్, రమేష్,మధు యాదవ్, నర్సింహా, శ్రీనివాస్,నర్సింహా, నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

## మర్పల్లి ఎస్ఐ రాజేంద్రప్రసాద్





వికారాబాద్ బ్యూరో 26 ఏప్రిల్ ప్రజాపాలన : బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని మర్పల్లి ఎస్ఐ రాజేంద్రప్రసాద్ అన్నారు. భావి సమాజం నిర్మాణం కోసం ఆడపిల్లల చదువు అత్యంతావశ్యకమని గుర్తు చేశారు. సోమవారం సాయంత్రం మర్పల్లి మండల పరిధిలోని పట్లూరు గ్రామంలో ఎస్బిఐ బ్యాంకు దగ్గర పోలీస్ శాఖ సామాజిక అవగాహన కార్యక్రమాలను గ్రామ సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పోలీస్ కళా బృందం వారు పలు సందేశాత్మక వీడియోలు ప్రదర్శించి పాటల ద్వారా ప్రజలలో చైతన్యవంతం కలిగించారు. మర్పల్లి ఎస్ఐ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ వికారాబాద్ ఎస్పి కోటిరెడ్డి ఆదేశాల మేరకు పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండని ఆడ పిల్లలకు పెండ్లి చేయడం చట్ట రీత్యా నేరమని హెచ్చరించారు. బాల్య వివాహాలు చేస్తే 1098 లేదా 100 పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు లైసెన్స్ తో పాటు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని హితవు పలికారు. మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదు అన్నారు. యువకులు డ్రగ్స్ మద్యం గంజాయి వంటి వాటికీ దూరంగా ఉండాలని సూచించారు. ఉద్యోగాల కోసం సిద్ధం అవుతున్న యువత వికారాబాద్ లో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటిపి నంబర్ లు ఇతరులకు చెప్పవద్దని ఏమైనా అనుమానం ఉంటే బ్యాంకు అధికారులను సంప్రదించాలని స్పష్టం చేశారు. శాంతి భద్రతల రక్షణలో ప్రజలు సహకరించాలని మర్పల్లి పోలీసులు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవరదేశి ఇందిర ఆశోక్ మాట్లడుతూ .. అనునిత్యం శాంతి భద్రతల పరిరక్షణలో తలమునకలై ఉండే పోలిసులు సామాజిక కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచడం అభినందనీయమని కొనియాడారు. కరోనా కష్ట కాలంలో పోలీసుల సేవలు మరువలేనివని గుర్తు చేశారు. నేరాల నియంత్రణ కోసం గ్రామంలో 24 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నామని వెల్లడించారు. గ్రామంలోని ముఖ్యమైన సమస్యలు మొదటి ప్రాధాన్యతగా తీసుకొని వాటిని పరిష్కారం చేయుటకు ముమ్మర ప్రయత్నాలు కొనసాగుతున్నాయని వివరించారు. మతసామరస్యానికి ప్రతీకగా గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు ఒకరిని ఒకరు గౌరవించుకుంటూ అన్నదమ్ములుగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గంజాయి ప్యాకెట్లు పట్టివేత

సిద్దిపేట: జిల్లాలోని కోహెడలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా గంజాయి ప్యాకెట్లు పట్టుబడ్డాయి. గంజాయి ప్యాకెట్లు విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 680 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితులను జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 8688810293 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| బాబురావు గొండ్ల | తల్లాడ మండలం | 9848236015 |
| డి.ప్రవీణ్ కుమార్ | కొడంగల్ | 9666027635 |
| టి.సురేష్ చారీ | ఆసిఫాబాద్ | 9000983108 |
| డి.భాస్కర్ | బెల్లంపల్లి | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | జన్నారం రూరల్ | 9493314399 |


## అధికారపక్ష నియంతృత్వ పోకడలు మానుకోవాలి..: కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు



మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 26, ప్రజాపాలన : ప్రతి నెలా జరిగే మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అధికారపక్ష నియంతృత్వ పోకడలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రావుల ఉప్పలయ్య, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వేములపల్లి సంజీవ్, కౌన్సిలర్ పుదరి సునీత మాట్లాడుతూ మున్సిపల్ జనరల్ ఫండ్ 44 లక్షల రూపాయల నిధులతో కొనుగోలు చేసి పట్టణంలో మంచి నీటి సరఫరా చేస్తున్న వాటర్ ట్యాంకర్ లపై కొంతమంది అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధుల ఫోటోలు మాత్రమే ఫ్లెక్సీ పెట్టుకోవడం పై కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. వెంటనే కౌన్సిలర్ కో ఆప్షన్ సభ్యుల ఫోటోలతో ఫ్లెక్సీ పెట్టాలని లేదంటే ఉన్న ఫ్లెక్సీ తీసివేయాలని డిమాండ్ చేస్తూ దీనికి సమాధానం చెప్పాల్సిందిగా చైర్మన్ ను పట్టుబట్టడం జరిగింది. ఇందుకు మున్సిపల్ చైర్మన్ ఫ్లెక్సీ తీయడం జరగదు మిగతా వారి ఫోటోలు పెట్టడం జరగదు అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం. దీని విషయమై చర్చించడానికి నిరాకరించడంతో మున్సిపల్ సమావేశాన్ని కాంగ్రెస్ కౌన్సిల్ సభ్యులు బహిష్కరించడం జరిగింది. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి నినాదాలు చేశారు. మిషన్ భగీరథ పనులు నత్తనడక నడుస్తున్నందున,వారి చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికే ఏ వన్ గ్రేడ్ గల మున్సిపాలిటీలో ఇంకా వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం సిగ్గుచేటని వారు అన్నారు. చాతనైతే మిషన్ భగీరథ పనులు వేగవంతం చేసి ప్రతిరోజు ప్రతి ఇంటికి నల్ల నీళ్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన లక్షల రూపాయల నిధుల ద్వారా వాటర్ ట్యాంకర్లు కొనుగోలు చేసి వాటిపై అధికార పార్టీ ప్రజాప్రతినిధులు కొందరివి మాత్రమే ఫ్లెక్సీలు పెట్టుకొని వారే సొంతంగా సరఫరా చేస్తున్నట్లు ప్రచారం చేసుకోవడం సొమ్మొకడిది సోకొకడిది లాగా ఉందన్నారు. ప్రతినెలా మున్సిపల్ కం కౌన్సిల్ సమావేశంలో ప్రతిపక్ష సభ్యులు ప్రజల సమస్యలపై చర్చించడానికి ప్రయత్నించగా వారికి ఎటువంటి అవకాశం ఇవ్వకుండా మున్సిపల్ చైర్మన్ నియంతృత్వ పోకడలు మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షేక్ మాజీద్ కౌన్సిలర్లు రామగిరి బానేశ్, పుదరి సునీత ప్రభాకర్, కొండ పద్మ చంద్రశేఖర్, జోగులు శ్రీలత సదానందం పాల్గొన్నారు.

## కొలతల తో సంబంధం లేకుండా ఉపాధి కూలి చెల్లించాలి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 26 ప్రజాపాలన ప్రతినిధి :తాటి పర్తి నందివనపర్తి గ్రామాలలో ఉపాధి కూలీల సమస్యలు తెల్సుకొని మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి అంజయ్య ఉపాధి హామీ పనీలో కొలతలు రద్దుచేసి ఉపాధి హామీ చట్టంలో నిర్ణయించిన ప్రకారం రోజు కూలి 257 రూపాయలు ఇయ్యాలి. ఉపాధిహామీ చట్టంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మార్పుల వలన ఉపాధి కూలీలు తీవ్రంగా నష్టపోతున్నారు వెంటనే వాటిని రద్దుచేసి గతంలో లాగా పద్ధతిలో పనులు కొనసాగించాలి. వాచర్స్ 6 మరియు కూలీలు వారాలనుండి గ్రామాలల్లో పని చేస్తున్న ఇ ప్పటికి డబ్బులు రాక పోవడం దుర్మార్గంకేంద్ర ప్రభుత్వం కూలీలకు ప్రతి వారం డబ్బులు వేయక పోవడం పనిలో అనేక మార్పులు తేవడం వలన యాచారం మండలంలో ఈనెలలో 12000వేల మంది కూలీలు పనికి పోయేవారు ప్రభుత్వం పుణ్యమా 3000వేల పైన మాత్రమే పనికి పోతున్నారు పోరాడి సాధించుకున్న ఉపాధిహామీ చట్టాన్ని నీరు కార్చడం కోసం మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తా ఉంది ఉపాధి హామీ చట్టం రక్షణకోసం పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలి. వ్యవసాయ కార్మిక సంఘం పోరాట ఫలితంగా పే స్లిప్ లు రిలీజ్ చేసినప్పటికీ అన్నిగ్రామాలకు కూలీలకు వెంటనే చేరాలి. మెడికల్ కిట్లు అందుబాటులో ఉండాలి . పనిముట్లు గడ్డపార తట్ట పార కొడవలి గొడ్డలి ఇయ్యాలి. గడ్డపార మొన వాటర్ బిల్లుల డబ్బులు పెంచాలి. కూలీలకు ప్రతివారం డబ్బులు చెల్లించాలి . తాటిపర్తి గ్రామంలో కారోబార్ అడిషనల్ గా ఉపాధి హామీ పని చూపిస్తున్నాడు. ఇక్కడ వెంటనే మేటును ఏర్పాటుచేసి అతని ద్వారా పని కల్పించాలి. పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ వంట నూనె నిత్యావసర సరుకుల ధరలు పెంచడం మోయలేని భారం ఐంది కాబట్టి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతన చట్టం ప్రకారం రోజుకు 600 రూపాయలు ఇవ్వాలి. సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలి. ఫీల్డ్ అసిస్టెంట్లను వెంటనే వీధిల్లో కి తీసుకోవాలి . పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి . ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. కూలీల అందరికీ పని కల్పించాలి ఈసందర్బంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం ఈ సందర్భంగా తాటిపర్తి గ్రామంలో నూతన కమిటీ ఎన్ను కోవడం జరిగింది. అధ్యక్షులు గా %ఎష్ట్ర% వరమ్మా ప్రధాన కార్యదర్శిగా %వీణ% ఖాసీం. సహాయ కార్యదర్శి వై బాలయ్య. కృష్ణ రెడ్డి ఉపాధ్యక్షులు బి పాపయ్య . యాదమ్మ మంగమ్మ బి మాదవి బ్రహ్మచారి ఎం రవి ఎం దీప తదితరులు ఉన్నారు.

## పూజల్లో పాల్గొన్న జడ్పీటీసీ ప్రమీల, దాసురావు దంపతులు..



తల్లాడ, ఏప్రిల్ 26 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని కలకొడిమ గ్రామంలోని కలకొడి వేంశ్వర (శివాలయం) ఆలయం లో మంగళవారం హనుమాన్ చాలీసా భజన కార్యక్రమం నిర్వహించారు. శివాలయం ప్రారంభం, ధ్వజ స్తంభాలు ప్రతిష్ట కావడంతో ప్రజలందరి క్షేమంకోసం ఈ హనుమాన్ చాలీసా కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా తల్లాడ జడ్పీటీసీ దిరిశాల ప్రమీల, ఆలయ కమిటీ చైర్మన్ దిరిశాల దాసురావు దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆదూరి వెంకటేశ్వర్లు, చాలీసా బృందం మాధవరావు, లక్ష్మమ్మ, పద్మ, అబ్బురం, రామయ్య, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫాను పంపిణీ చేసిన కార్పోరేటర్ సుభాష్ నాయక్



మేడిపల్లి, ఏప్రిల్ 26 (ప్రజాపాలన ప్రతినిధి ):రంజాన్ పండగను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ప్రభుత్వం అందించ్చే రంజాన్ కానుకలను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ డాక్టర్ సుభాష్ నాయక్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ఆదేశానుసారం ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ తోఫాను పంపిణీ చేశారు. ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కార్పొరేటర్ సుభాష్ నాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ తెరాస అధ్యక్షులు పి. బాలరాజ్, కార్యదర్శి.వి. శ్రీనివాస్, బి మల్లేష్, ఝాంగీర్, ఎండి ఖాన్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కోనా నరసింహారావు ని సన్మానించిన బీజేపీ పట్టణ కమిటీ



మధిర ఏప్రిల్ 26 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడు నరసింహారావుహ్యూమన్ రైట్స్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గా నియమించబడిన సదర్భంగా బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ కమిటీ నాయకులు మాట్లాడుతూ కోనా నరసింహారావు తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ కార్యదర్శిగా ఎంపిక అయినందుకు అభినందించారు ఆయన ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు, పాపట్ల రమేష్, బీజేపీ జిల్లా కార్యదర్శి, చిలువేరు సాంబశివరావు, రూరల్ మండల్ ఇంచార్జ్, రామిశెట్టి నాగేశ్వరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు, కుంచం కృష్ణారావు, సీనియర్ నాయకులు, సోమేశ్వరావు, పగడాల నాగేంద్రబాబు, గౌస్,ఖాజామియా, వెంకటేశ్వరతదితరులు పాల్గున్నారు,

## హరిజనవాడ హైస్కూల్ లో పిల్లలకు పరీక్షకు సంబంధించిన అట్టలు పెన్నులు వితరణ



మధిర ఏప్రిల్ 26 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడు శ్రీ పుల్లఖండం చంద్రశేఖర్, హరిజనవాడ హైస్కూల్ 10వ క్లాస్ 49 మంది విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్, పెన్సిల్, రబ్బర్, షార్ప్ నర్, హాల్ టికెట్ పెట్టే పోచ్, స్టార్ చాక్లెట్ పంచి, వచ్చే నెలలో జరుగబోయే పబ్లిక్ పరీక్షలలో మంచి రాంక్ లు తెచ్చుకుని, ఉన్నత విద్య అభ్యసించి, జీవితంలో ఉన్నతస్థాయికెదిగి తమ కుటుంబాలకు, సమాజాభివృద్ధికి వెన్నుదన్నుగా నిలవాలని కోరుతూ, శుభాకాంక్షలు అందచేశారు. ఈ కార్యక్రమంలో, రిటైర్డ్ ఎమ్.డి.ఓ. మాధవరపు నాగేశ్వరరావు, చంద్రశేఖర్ మనవడు అక్షయ్ కార్తీక్, మనవరాలు సాన్విక, హెచ్.ఎమ్. విజయశ్రీ మేడం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బైకు అదుపు తప్పి కొవ్వూరి శ్రీనివాసులు మృతి

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ తేది 26 ప్రజాపాలన ప్రతినిధి:తేదీ: 26.04.2022 నాడు ఉదయం 10:00 గంటలకు కొవ్వూరి శ్రీనివాసులు, తండ్రి: కోటయ్య, వయస్సు: 50 సం: లు, వృత్తి: కల్వకుర్తి డిపో %=ుజ% కండక్టర్, నివాసం: తుర్కయంజాల్, అబ్దుల్లాపూర్మెట్ మండలం, రంగా రెడ్డి జిల్లా. నివాసి తన స్వంత గ్రామమైన బ్రహ్మణపల్లి, మాడ్గుల్ మండలం, రంగా రెడ్డి జిల్లా నుండి తన యొక్క బైక్ %ుూ 22ూ+% 582 పై బయల్దేరి వస్తుండగా మార్గ మధ్యలో మద్యాహ్నం 2 గంటలకు ఇబ్రహీంపట్నం మండలం శేరిగూడ గ్రామం వద్దకు చేరుకోగానే అతని యొక్క బైక్ అదుపు తప్పి తనంతటతానే క్రింద పడిపోగ అతని యొక్క ఛాతికి బలమైన గాయం కావడం తో చికిత్స నిమిత్తం అతనిని మాక్సీ క్యూర్ హాస్పిటల్ %దీచీ% రెడ్డి నందు అడ్మిట్ చేయగా అతను చికిత్స పొందుతూ సుమారు 4:00 గంటలకు చనిపోయినాడు. ఇట్టి విషయం పై కొవ్వూరి శ్రీనివాసులు యొక్క అల్లుడైన బొమిశెట్టి ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు పై ఇబ్రహీంపట్నం పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎన్.రాములు

## ఆశ

జీవితాలు ఉద్యమం నడుస్తూనే ఉంది. ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి పోలీసు కాల్పులు జరిపి చంపిస్తూనే ఉన్నాడు. కొండా లక్ష్మణ్ బాపూజీ, సదాలక్ష్మి, ఈశ్వరీబాయిలను కాదని మర్రి చెన్నారెడ్డి జై తెలంగాణ ఉద్యమాన్ని నడుపుతూనే ఉన్నాడు. నేను బీడీల కంపెనీలో బీడీలు చేస్తూనే ఉన్నాను.

### *చదువుతో ముడిపడిన జీవితాలు మావి:*

మా జీవితాలు చదువులతో ముడిపడి ఉన్నాయి. మా ఉద్యోగాలు చదువులతో ముడిపడి ఉన్నాయి. అందువల్ల మా చదువులెలా సాగాయో అనేది ఒక చరిత్ర. ఇపుడు అందరి జీవితాలు చదువుతోనే ముడిపడి ఉన్నాయి. ఇందులో చదువు చుట్టూ ఆనరించిన అంశాలే ప్రాధాన్యత వహించాయి. విద్యావంతులు, మేధావులు , ఉద్యోగులు పుస్తకాలు మలిచిన మనుషులే.

చూస్తుండగానే ఉద్యమాలు, సాహితీచర్చలు, శాఖ నిర్వహణ, బీడీ కంపెనీలో పనిచేయడం, ఎందరికో ఉద్యోగాలు రావడం, నాకు రాకపోవడం వంటి అనేక సంఘటనలు జరిగాయి. మూడేళ్లు గడిచాయి. ఒకరకమైన అల్పత్వ భావన మొదలైంది. డిగ్రీలో చేరకపోతిని కదా అని బాధపడ్డాను. డిగ్రీలో చేరి వుంటే ఉద్యోగంలో భాగంగా డిగ్రీకూడా మూడేండ్లు అయిపోయి ఉండేది. దారిలో ఎవరైనా స్నేహితులు ఎదురైతే తల వంచుకుని చూడనట్టుగా వెళ్లిపోయేవాడిని. పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం వస్తుందని అనుకున్న ఆశ నీరు కారిపోయింది. మేము అప్లయ్ చేసేటప్పుడు ఎక్కడివాళ్ళు అక్కడ కాలేజీలో చేరిపోయిన తర్వాత పోస్టల్ నోటిఫికేషన్‌లు వచ్చేవి. అది కాస్త ముందుకు జరిగి రిజల్ట్ రాగానే అప్లయ్ చేసుకునేవిధంగా నోటిఫికేషన్ రావడంవల్ల అప్లయ్ చేసేవారి సంఖ్య పెరిగిపోయింది. జై తెలంగాణ ఉద్యమం వల్ల, మాస్ కాపీయింగ్ వల్ల కటాఫ్ మార్కులు 83 శాతానికి పెరిగాయి. తెలంగాణ ఉద్యమంవల్ల విద్యార్థులు ఒక సంవత్సరం విద్యాసంవత్సరం నష్టపోయారు. డిగ్రీని నాలుగేండ్లు చదవాల్సి వచ్చింది. ఉద్యోగులు, ఉపాధ్యాయులు అనేక సమ్మెలు చేశారు.

ఇలా తెలంగాణ సమాజం అనేకవిధాలుగా నష్టపోయింది. మాస్ కాపీయింగ్‌వల్ల నాలాంటివాళ్లకు ఉద్యోగాలు రాకుండా పోయాయి. జీవిత గమనమే మారిపోయింది. ఉన్న నగలు అమ్ముకోవడంతో జీవితం గురించి, ఉద్యోగం గురించి పునరాలోచనలో పడ్డాను. నన్ను నేను సమీక్షించు కున్నాను. దాంతో జీవితం మరోమలుపు తిరిగింది. నా క్లాస్‌మేట్లతోపాటు నేను చదవలేకపోయాను. ఉద్యోగం సంపాదించలేక పోయాను. వీళ్లందరి ముందు తలవంచుకుని వారి హేళన దృష్టికి అందకుండా ఎక్కడో దూరానికి వెళ్లిపోవాలి అనిపించింది. అతి విశ్వాసంవల్ల చాలా కోల్పోయాను అనిపించింది. అలా సమీక్షించుకుని కొత్త నిర్ణయాలు తీసుకున్నాను. అలా జీవితం మలుపు తిరిగింది. నా జీవితం రెండవ దశలోకి ప్రవేశించింది.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## ముస్లీం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ..

**ఔదార్యం చాటుకున్న సమరయోధురాలు బీజాన్ బీ..**



తల్లాడ, ఏప్రిల్ 26 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ పట్టణానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధురాలు షేక్. బీజాన్ బీ రంజాన్ పర్వదినం సందర్భంగా తల్లాడ మండలంలో ముస్లిం సోదరులకు మంగళవారం రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఆమె భర్త షేక్. అహ్మద్ జ్ఞాపకార్థం వారి కుమారులు, మనువళ్లు అక్బర్, బహుదూర్, బాహోర్లీ, ఖదీర్ తదితరులు సుమారు లక్షన్నర విలువచేసే సరుకులను 250 కుటుంబాలకు అందించారు. మండలంలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో ముస్లిం మతపెద్దలు గాలిబ్ సాహెబ్, జానీపాషా, మజార్ చేతులమీదుగా వీటిని అందించారు. ఈ సందర్భంగా బీజాన్ బీ మాట్లాడుతూ రంజాన్ పండుగను ప్రతిఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. దీంతో ముస్లిం సోదరులు ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లింమత పెద్దలు పైజామ్, అన్వర్, జాన్ పాషా, జానీ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కలలు కన్న స్వరాజ్యం కోసం బహుజనులంతా ఏకం కావాలి

**ఇండియా ప్రజాబంధు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ అద్దంకి రంజిత్ ఓఫిర్**



మంచిర్యాల బ్యూరో, ఏప్రిల్ 25, ప్రజాపాలన: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కలలు కన్న స్వరాజ్యం కోసం బహుజనులంతా ఏకం కావాలని ఇండియా ప్రజాబంధు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ అద్దంకి రంజిత్ ఓఫిర్ అన్నారు. మంగళవారం నస్పూర్ లో ఆ పార్టీ జిల్లా కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశం లో రాష్ట్ర అధ్యక్షులు తాడెం రాజ్ ప్రకాష్ తో కలిసి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ లో పలువురు చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళిత,బహుజనుల హక్కులు కాలరాస్తున్నాయని, రాజ్యాధికారం లో మన హక్కుల కోసం అందరూ ఏకావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జాతీయ కోశదికారి తోట నరసింహులు, జాతీయ క్రమశిక్షణ అధ్యక్షులు నీల్ ఆర్మ్ స్ట్రాంగ్, జాతీయ కార్యనిర్వహణ కార్యదర్శి పాలమకుల మధు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగు రామచెంద్రు, రాష్ట్ర యువబంధు అధ్యక్షులు మైసంగారి సునీల్, పెద్దపల్లి పార్లమెంటరీ అధ్యక్షులు గడ్డం సత్య గౌడ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సురేష్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బోల్ల మధుకర్, మంచిర్యాల జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ జానీ, జిల్లా సెల్ మైనారిటీ ఉపాధ్యక్షులు హాజి పాష మహిళా యువ బంధు అధ్యక్షురాలు కొంకటి జ్యోతి కుమ్మరి రాజేష్, థామస్, శ్రీనివాస్ గౌడ్, కలిం, కళ్యాణ్, కోంకటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ కానుకలను అందచేసిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి, ఏప్రిల్ 26 , ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణంలోని జామా మసీదులో సోమవారం రంజాన్ పండుగ సంధర్బంగా ప్రభుత్వం నుండి వచ్చిన, కానుకలను నిరుపేద ముస్లిం సోదర, సోదరిమనిలకు, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అందచేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మైనారిటీల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత ,,వైస్ చైర్మన్, బి, సుదర్శన్ ,కౌన్సిలర్లు షేక్ అఫ్సర్, ,అస్మా యూసుఫ్ ,నీలి కృష్ణ బొడ్డు నారాయణ,, తెరాస మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండిఎజాజ్, కో అప్షన్ సభ్యులు వాజీద్,సాజిద్, పట్టణ కార్యదర్శి, కలీం బేగ్, జామ మస్జీద్ అధ్యక్షులు హాజీ,గౌసే ఆజాం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు షైక్ ముక్తియార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాజా, వార్డ్ మైనారిటీ అధ్యక్షులు యూసుఫ్, నాయకులు సయ్యద్ ఉల్ఫాత్, షైక్ మునీర్, ఎండీ అన్వార్, వాజీద్, సలీం ఖాన్,అంజాద్ ఖాన్, తాజ్ ఖాన్, జావీద్, షైక్ సలీం, ఖాసీం, తయ్యబ్, జలీల్, పోలు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సోమగూడెం లో పోచమ్మ తల్లి విగ్రహాల పునః ప్రతిష్టాపన

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**



బెల్లంపల్లి ఏప్రిల్ 26 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి నియోజకవర్గం లోని బెల్లంపల్లి మండలం, సోమగూడెం గ్రామంలో, మంగళవారం నాడు పోషమ్మ తల్లి విగ్రహాల పునఃప్రతిష్టాపన కార్యక్రమంలో, ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు రహదారుల నిర్మాణంలో పోతున్న దేవాలయం ఎంతో పురాతనమైన దనీ, పురాతన పోచమ్మ తల్లి దేవాలయం పోతున్న సందర్భంగా కొత్త దేవాలయ ఏర్పాటుకు సహకరిస్తున్న సోమగూడెం ప్రజలందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. గుడి నిర్మాణం లో తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్, టి, సత్యనారాయణ , ఎంపీపీ గోమాస శ్రీనివాస్ , గ్రామ సర్పంచ్ ప్రమీల గౌడ్ , మండల ఎంపీటీసీలు, సర్పంచ్ లు, ఇతర ప్రజాప్రతినిధులు, తెరాస నాయకులు, తదితరులు పాల్గొన్నారు .

## "మే " డే ఉత్సవాలను విజయవంతం చేయండి

**టి ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎస్ సి ఎల్ యు, ప్రధాన కార్యదర్శి టి, మనీ రామ్ సింగ్.**



బెల్లంపల్లి ఏప్రిల్ 26 ప్రజా పాలన ప్రతినిధి: ప్రపంచ కార్మికుల దినోత్సవం 136వ "మే" డే ఉత్సవాల సందర్భంగా మే 1 ఆదివారం హైదరాబాదులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం, ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో నిర్వహించే 136వ "మే" డే ఉత్సవాలను సింగరేణి లోని 11 ఏరియాలకు చెందిన సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్, టి ఎన్ టి యు సి, నాయకులు, కార్యకర్తలు, కేంద్ర కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్, ప్రధాన కార్యదర్శి, పి మణి రామ్ సింగ్ లు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు బక్కని నర్సింలు, టి ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు, ఎం కె బోస్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వి వి రత్నాకర్ రావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఏడుకొండలు , పెద్ద పెల్లి పార్లమెంట్ అధ్యక్షులు సంజయ్, కొమరం భీమ్ జిల్లా అధ్యక్షులు, జి, ఆనంద్, టి ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఏ బి, మోహన్ రావు, తదితరులు పాల్గొంటారని, అనంతరం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం, సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో పాల్గొనుటకు గురించి, చర్చించడం జరుగుతుందని తెలిపారు.

## నిరుపేదల ఆకలి తీర్చుతున్న జనహిత సేవా సమితి



బెల్లంపల్లి ఏప్రిల్ 26 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణంలోని జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో,కొన సాగుతున్న జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం, మంగళవారం నాటికి 84 వ రోజుకు చేరుకుందని జనహిత సేవాసమితి అధ్యక్షులు, ఆడెపు సతీష్ తెలిపారు. మంగళ వారం ఆయన పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. అన్ని దానాల్లోకన్న, అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారికి, ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు, 2021లో ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 న ప్రారంబించడం జరిగిందని, దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.మంగళవారం నాటికి 84 వ సారి కి చేరుకుందని, ఈరోజు అన్నదాన కార్యక్రమం కొరకు దాతలు, సేవా సమితి సభ్యులు, గాజుల లావణ్య, కైలాష్, దంపతుల పెళ్లిరోజు సందర్భంగా నిరుపేదలకు, కూలీలకు, చిరువ్యాపారులకు, బాటసారులకు యాచకులకు, ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి ఉపాధ్యక్షురాలు హనుమండ్ల రమాదేవి, కార్యవర్గ సభ్యులు సింగతి తిరుమల్, కందుల రాజన్న,పొలంపల్లి రాజేష్, నిచ్చకోలా గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుని కలిసిన దెందుకూరు టిఆర్ఎస్ పార్టీ నాయకులు



మధిర ఏప్రిల్ 26 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో దెందుకూరు గ్రామం మంగళవారం నాడు ఉదయం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు తాతా మధు కలిసి గ్రామంలో అభివృద్ధి పనులు మరియు పార్టీ పరిస్థితులును మధు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన జిల్లా అధ్యక్షులు మీ సమస్యలు తప్పక పరిష్కరిస్తామని కష్టపడే ప్రతి కార్యకర్తకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని తెలియచేసారు. దెందుకూరు గ్రామంలో హాస్పిటల్ మంజూరు చేయించాలి అని మధిర విజయవాడ రోడ్డు మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ నుండి దెందుకూరు గ్రామం వరకు రోడ్డు విస్తరణచేసి డివైడర్ నిర్మించాలి అని. దెందుకూరు చిలుకూరు అంతర రాష్ట్ర రహదారి విస్తరణ చెయ్యాలి అని కోరారుఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సభ్యులు చుంచువిజయ్,గుర్రం కళాధర్, గుర్రం భాస్కర్,మాజీ సొసైటీ అధ్యక్షులు మాదాల శరత్,అమిరనేని వేంకటేశ్వరరావు,అల్లు అంకబాబు,పగడిపల్లి ఉద్దండు,రాములు,కొల్లి సాయి తదితరులు పాల్గొన్నారు

## మధిర, ఎర్రుపాలెం మండలం రైతులందరికీ విజ్ఞప్తి

మధిర ఏప్రిల్ 26 ప్రజా పాలన ప్రతినిధి నియోజకవర్గ పరిధిలో మీకు సంబంధించిన వ్యవసాయ భూమిలో విద్యుత్ లైన్ల కింద సుబాబుల్ మరియు ఇతర పొడవైన చెట్లు ఏపుగా పెరిగి విద్యుత్ లైన్లకు తగిలి విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడడం వలన విద్యుత్ వినియోగదారులకు మరియు రైతులకు అదేవిధంగా విద్యుత్ శాఖ కు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. అంతే కాకుండా పొడవుగా పెరిగిన చెట్లు విరిగి విద్యుత్ లైన్ల పై పడితే విద్యుత్ లైన్లు తెగిపోయి మనుషులకు, మూగజీవులకు ప్రాణ నష్టం కలిగే అవకాశం ఉంటుంది. అదే విధంగా విద్యుత్ శాఖ కూడా ఆర్థిక పరంగా నష్టం వాటిల్లో అవకాశం ఉంది. కావున రైతులందరూ కూడా విద్యుత్ లైన్ల కింద ఉన్నటువంటి పెరిగిన చెట్లను తొలగించుకో వలసినదిగా విద్యుత్ శాఖ మధిర సబ్ డివిజన్ %ూణజు జన% సుధాకర్ తెలియజేస్తున్నారు.

## మునగనూరు గ్రామంలో కెవిపిఎస్ నూతన కమిటీ ఎన్నిక



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ తేది 26 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహింపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మునగనూరు గ్రామం లో కెవిపిఎస్ నూతన గ్రామ కమిటీ. 21 .మంది కమిటీ సభ్యులతో ఏర్పడింది.గ్రామ అధ్యక్షులు. జి బాబురావు. ఉపాధ్యక్షులు వి. సువర్ణ. ప్రధాన కార్యదర్శి. జి పద్మ. సహాయ కార్యదర్శి. కె. మేరీ. సభ్యులు లావణ్య. రూతు. జి ప్రభాకర్.వి. పాపయ్య... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. కెవిపిఎస్ జిల్లా నాయకులు ఇల్లూరి భాస్కర్ హాజరు కావడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలి అంటూ రాష్ట్రంలో ఉన్న ప్రతి దళిత కుటుంబానికి కూడా దళిత బంధు ఇవ్వాలని ఎస్సీ కార్పొరేషన్ లోన్స్ ఇవ్వాలని కెసిఆర్ సీట్లో కూర్చునే ముందు ప్రతి దళిత కుటుంబానికి 3 ఎకరాల భూమి డబుల్ బెడ్ రూములు ఇస్తానని వాగ్దానం చేసాడు కానీ ఇంతవరకు ఏ దళిత కుటుంబానికి కూడా న్యాయం జరగలేదు అని ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి హాజరైన . కెవిపిఎస్ మండల నాయకులు కే.సత్యనారాయణ కే. ఆదామ్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ సిపిఎం పార్టీ కన్వీనర్ కమిటీ సభ్యులు. శ్రీరామ్ మూర్తి తదితరులు హాజరు కావడం జరిగింది.

## సాహిత్య ప్రయోజనం పై విస్తృతోపన్యాసం: వేమురామulu




మధిర ఏప్రిల్ 26 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడుప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర నందు తెలుగు విభాగం ఆధ్వర్యంలో "సాహిత్య ప్రయోజనం అనే అంశం మీద విస్తృతోపన్యాసం ఏర్పాటు చేయటం జరిగింది. ప్రముఖ రచయిత, వక్త తెలుగు పండితులు శ్రీ వేము రాములు విస్తృతోపన్యాసం చేశారు. సాహిత్యం వల్ల ప్రజలలో మార్పు తీసుకరావచ్చని అనేక మార్లు రుజువైందని, కనుక ప్రాచీన కాలం నుండి నేటి ఆధునిక కాలం వరకు అనేక మంది రచయతలు సాహిత్యానికి సేవ చేసారు. విద్యార్థినీ విద్యార్థులు మీరు కూడా భవిష్యత్తులో తెలుగు సాహిత్యాన్ని మరింత పురోభివృద్ధి చెందేలా మీ వంతు కృషి చేయాలని అన్నారుఈ కార్యక్రమంలో కళాశాల తెలుగు విభాగాధిపతిశ్రీమతి శీలం ఇందిర, ప్రిన్సిపాల్, ఎ.ఎల్.ఎన్.శాస్త్రి,వైస్ ప్రిన్సిపాల్ కె. రవికుమార్ మరియు ఇతర అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం వేము రాములు ని ఘనంగా సన్మానించారు.

# భీమ్లా ఫలితంతో ఆ రీమేక్ పై పవన్ క్లారిటీ



పవన్ కళ్యాన్ వరుసగా రీమేక్ లతో సక్సెస్ లను దక్కించుకున్నాడు. బాలీవుడ్ హిట్ మూవీ పింక్ ను తెలుగు లో వకీల్ సాబ్ గా రీమేక్ చేసి ఘన విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. ఇక మలయాళం సూపర్ హిట్ అయ్యప్పనుమ్.. సినిమా ను భీమ్లా నాయక్ గా రీమేక్ చేసి బ్లాక్ బస్టర్ సక్సెస్ ను దక్కించుకున్న విషయం తెల్సిందే. రీమేక్ లు ఈమధ్య కాలంలో చాలా కామన్ అయ్యాయి. కనుక పవన్ మరిన్ని రీమేక్ లు చేసేందుకు ఆసక్తిగా ఉన్నాడని తెలుస్తోంది. ఇప్పటికే రెండు మూడు రీమేక్ లను పవన్ చేయబోతున్నట్లుగా ప్రముఖంగా వార్తలు వస్తున్నాయి. ఆ వార్తల్లో క్లారిటీ రావాల్సి ఉంది. పవన్ భీమ్లా నాయక్ సక్సెస్ తర్వాత రీమేక్ ల విషయంలో చాలా స్పష్టంగా ఉన్నాడు. కొత్త కథల కంటే రీమేక్ ల వల్లే ప్రయోజనం ఎక్కువగా ఉంది కనుక రీమేక్ లు చేయాలని ఆయన భావిస్తున్నాడట. అందుకే తమిళ సూపర్ హిట్ మూవీ థేరీ ని తెలుగు లో రీమేక్ చేసేందుకు సిద్దం అయ్యారని తెలుస్తోంది. విజయ్ హీరోగా సమంత హీరోయిన్ గా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కి 2016 సంవత్సరంలో విడుదల అయిన చిత్రం 'థేరీ'. ఆ సినిమా లో విజయ్ పోలీస్ ఆఫీసర్ గా కనిపించి మెప్పించాడు. తెలుగు లో థేరీని డబ్బింగ్ చేసి విడుదల చేశారు. ఇక్కడ కూడా బాగానే ఆకట్టుకుంది. కాని విజయ్ కి పెద్దగా ఆ సమయంలో క్రేజ్ లేని కారణంగా జనాలు ఆ సినిమాను అప్పుడు పట్టించుకోలేదు. అందుకే ఇప్పుడు పవన్ కళ్యాణ్ ఆ సినిమాను రీమేక్ చేయాలని నిర్ణయించుకున్నాడు. సాహో చిత్ర దర్శకుడు సుజీత్ ఇప్పటికే రీమేక్ కు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ ను ఫినిష్ చేసే పనిలో ఉన్నాడు. దానయ్య ఈ సినిమా ను నిర్మించబోతున్నాడు. పవన్ కళ్యాణ్ ఇన్నాళ్లు ఊగిసలాటలో ఉండి భీమ్లా నాయన్ ఫలితం తర్వాత ఒక స్పష్టమైన నిర్ణయానికి వచ్చేశాడు. రీమేక్ కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం మాత్రమే కాకుండా ఇదే ఏడాది చివర్లో డేట్లు కూడా ఇచ్చేందుకు ఓకే చెప్పాడని సమాచారం అందుతోంది. ప్రస్తుతం క్రిష్ దర్శకత్వంలో హరి హర వీరమల్లు సినిమా చేస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమా ముగింపు దశకు వచ్చింది. మరో వైపు భవదీయుడు భగత్ సింగ్ సినిమాను హరీష్ శంకర్ దర్శకత్వంలో పవన్ చేయాల్సి ఉంది. ఈ రెండు సినిమాల తర్వాత సురేందర్ రెడ్డి దర్శకత్వంలో ఒక సినిమాను పవన్ కళ్యాణ్ చేస్తాడనే వార్తలు వచ్చాయి. సురేందర్ రెడ్డి దర్శకత్వంలో సినిమా కాస్త ఆలస్యం అయినా కూడా సుజీత్ దర్శకత్వంలో తేరీ సినిమా రీమేక్ ను పట్టాలెక్కించే అవకాశాలు ఉన్నాయంటూ ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. పవన్ కళ్యాణ్ వచ్చే ఎన్నికల లోపు సాధ్యం అయినన్ని ఎక్కువ సినిమాలు చేయాలని భావిస్తున్నాడు. అందుకే సినిమా సినిమాకు రెండు మూడు నెలల సమయం కంటే ఎక్కువ కేటాయించవద్దని కూడా ఆయన ఆలోచనలో ఉన్నట్లుగా తెలుస్తోంది. అందుకే ఆయనతో వర్క్ చేయాలనుకున్న ప్రతి ఒక్కరు కూడా ప్రీ ప్రొడక్షన్ వర్క్ అందుకు తగ్గట్లుగా ప్లాన్ చేస్తున్నారు.

## జాక్ పాట్ అంటే రష్మికనే అడగాలి



కాఫీ విత్ కరణ్ షోకి ఉన్న క్రేజ్ గురించి తెలిసిందే. ఫిల్టర్ లేకుండా అన్ని రహస్యాల్ని ఈ వేదికపై బయటపెట్టేస్తుంటారు స్టార్లు. ఇంతకుముందు రాజమౌళి- ప్రభాస్ - రానా వంటి ప్రముఖులకు ఈ ఆఫర్ దక్కింది. ఇప్పుడు అందాల కథానాయిక రష్మిక మందనకు కూడా ఇలాంటి అరుదైన ఛాన్స్ దక్కింది. కాఫీ విత్ కరణ్ షో పాపులారిటీకి వివాదాలు కూడా ఒక కారణం. చివరి సీజన్ షో కొన్ని వివాదాలతో అట్టుడికించింది. ఇప్పుడు కొత్త సీజన్ మొదలవుతోంది. బాలీవుడ్ నుంచి బడా స్టార్లు ఈ కార్యక్రమంలో కనిపించనున్నారు. మొదటి ఎపిసోడ్ లో బాలీవుడ్ నుండి నవదంపతులు అలియా భట్- రణబీర్ కపూర్ లు పాల్గొంటారు. ఆ తర్వాత రష్మిక కూడా ఈ షోలో అరంగేట్రం చేస్తుంది. నేషనల్ క్రష్ గా వెలిగిపోతున్న రష్మిక మందన లక్ గురించి ఎంత చెప్పినా తక్కువే. టాలీవుడ్ లో ఛలో- గీత గోవిందం చిత్రాలతో హిట్లు అందుకుని వరుసగా పాన్ ఇండియా స్టార్లతో నటించేస్తోంది. పుష్పతో ఒక రేంజు హిట్టందుకుంది. ఇప్పటికిప్పుడు బాలీవుడ్ క్రేజీ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. యానిమల్ చిత్రంలో రణబీర్ లాంటి అగ్ర హీరో సరసన జాక్ పాట్ కొట్టేసింది రష్మిక. పాపులర్ వెబ్ సిరీస్ ఫ్రాంఛైజీలతో మంతనాలు సాగిస్తోందని సమాచారం. ఇప్పటికే ముంబైలో ఇల్లు కొనుక్కుని సెటిలైన ఈ బ్యూటీ మునుముందు కాఫీ విత్ కరణ్ షోలో కనిపించాక మరింత హాట్ ఫేవరెట్ గా మారిపోతుందనడంలో సందేహం లేదు.

## 'తలైవర్ 169' లో స్టార్ హీరో ఎవరు?



ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాల హవా కొనసాగుతోంది. అదే క్రమంలో మల్టీస్టారర్ల ట్రెండ్ కూడా ఊపందుకుంది. విభిన్న భాషల నుంచి అగ్ర హీరోలు కలిసి నటిస్తే దక్కే రిజల్ట్ వేరుగా ఉంటోంది. ఇక సూపర్ స్టార్ రజనీ కాంత్ నటించే ప్రతి సినిమా పాన్ ఇండియా కేటగిరీలోనే విడుదలవుతాయన్న సంగతి తెలిసిందే. రజనీతో పాటు అగ్ర హీరోలు నటించేందుకు ఆసక్తిగా ఉంటారు. అదే క్రమంలో రజనీతో కలిసి నటించే అవకాశం ఉంటే.. ఇటు తెలుగు స్టార్లు సిద్ధంగానే ఉన్నారు. కానీ రజనీ నటిస్తున్న తాజా చిత్రంలో ఒక తమిళ అగ్ర హీరోనే తీసుకోవడం చర్చనీయాంశమైంది. ఇరుగు పొరుగు భాషల నుంచి హీరోలకు ఏమాత్రం ఛాయిస్ లేదు. ఇక ఈ చిత్రానికి బీస్ట్ సినిమాతో డిజాస్టర్ అందుకున్న నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకుడు. అన్నాథే లాంటి యావరేజ్ తర్వాత రజనీ కొన్ని నెలలు విరామం తీసుకున్నాడు ఇటీవలే కొత్త ప్రాజెక్ట్ను ప్రకటించాడు. తాత్కాలికంగా తలైవర్ 169 అని టైటిల్ ని ఫిక్స్ చేశారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. అనిరుధ్ రవిచందర్ దీనికి సంగీతం సమకూరుస్తున్నారు. ఇక బీస్ట్ చిత్రంపై ఎన్నో అంచనాలు పెట్టుకున్నా ఆశించినది దక్కలేదు. దీనికి నెల్సన్ దిలీప్ కుమార్ బాధ్యత వహించాలంటూ దళపతి విజయ్ తండ్రిగారు ఆరోపించిన సంగతి తెలిసిందే. బీస్ట్ స్క్రీన్ ప్లే బాలేదంటూ ఆయన బహిరంగంగా విమర్శించారు. అయినా ఇప్పుడు అన్నిటికీ సమాధానంగా రజనీ సినిమాతో కంబ్యాక్ అయ్యి నెల్సన్ సత్తా చాటాల్సి ఉంటుంది. రజనీ-శివ కార్తికేయన్ కాంబినేషన్ అంటే తమిళనాడులో భారీ అంచనాలుంటాయి. దానికి తగ్గట్టే కాన్సెప్టును కూడా నెల్సన్ ప్లాన్ చేస్తున్నారట. శివకార్తికేయన్ ఎంపికపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంటుంది. పాన్ ఇండియా మార్కెట్ నేపథ్యంలో అతడు ఇరుగు పొరుగు భాషల నుంచి స్టార్లను ఎంపిక చేసుకునే ఛాయిస్ ఉందేమో వేచి చూడాలి.

## తమిళం-హిందీలో మహేష్ రేంజ్ ఎంత?




తెలుగు సినిమా మార్కెట్ రేంజ్ అమాంతం మారింది. హిందీలో వంద కోట్లు సునాయాసంగా వసూలు చేసే రేంజుకు చేరుకుంది మన పరిశ్రమ. పాన్ ఇండియా సినిమాలతో మన స్టార్లు దుమ్ము దులిపేస్తున్నారు. పాన్ ఇండియా రేస్ లో ప్రభాస్ - రామ్ చరణ్- ఎన్టీఆర్- యష్ (కన్నడం) ఇప్పటికే సత్తా చాటారు. మునుముందు ఈ రేస్ లోకి మహేష్ కూడా చేరబోతున్నారు. రాజమౌళితో మూవీ కోసం అతడు సన్నాహకాల్లో ఉండడంతో భారీ అంచనాలేర్పడుతున్నాయి. పై పాన్ ఇండియా స్టార్లంతా 1000 కోట్ల క్లబ్ హీరోలు. అందువల్ల మహేష్ మీద బోలెడంత ప్రెజర్ పని చేస్తోంది ఇప్పుడు. అయితే త్వరలోనే రిలీజవుతున్న సర్కార్ వారి పాట సన్నివేశమేమిటీ? అన్నది హాట్ టాపిక్ గా మారుతోంది. ఈ సినిమాని తెలుగు రాష్ట్రాలు సహా అమెరికాలో అత్యంత భారీగా విడుదల చేస్తున్నారు. హిట్టయితే 200 కోట్లు వసూలు చేస్తుందని అంచనా. ఇక అమెరికాలో బుకింగులు ప్రారంభమయ్యాయి. యుఎస్.ఏ లో ప్రీమియర్లతోనే సేఫ్ జోన్ కి వస్తుందని టాక్ వినిపిస్తోంది. అదే క్రమంలో తమిళ డబ్బింగ్.. హిందీ డబ్బింగ్ పైనా టీమ్ ఫోకస్ చేస్తోందని సమాచారం. తొలిగా తమిళ వెర్షన్ ని రెడీ చేస్తున్నారట. తమిళ డబ్బింగ్ వెర్షన్ కూడా తెలుగు వెర్షన్ తో సమానంగా అంటే మే 12 న విడుదలవుతోంది. మహేష్ కి తమిళనాట భారీ ఫాలోయింగ్ ఉంది. అతడి రేంజు అక్కడ అంతకంతకు పెరుగుతోంది. ఇలాంటి సమయంలో ఎస్.వీ.పీతో అక్కడా భారీ టార్గెట్ ని ఫిక్స్ చేసారని తెలిసింది. అయితే సర్కార్ వారి పాట హిందీ డబ్బింగ్ కి సంబంధించిన సరైన సమాచారం లేదు. ప్రస్తుతానికి మూవీ విడుదలపైనే టీమ్ ఫోకస్ చేసింది. సర్కారు వారి పాట బ్యాంకింగ్ స్కామ్ ఆధారంగా తెరకెక్కింది. ఇందులో మహేష్.. మోసపోయిన బ్యాంక్ మేనేజర్ వారసుడిగా కనిపించనున్నారు. తన తండ్రి నిజాయితీని నిరూపించే క్రమంలో భావోద్వేగాలు ఎంటర్ టైన్ మెంట్ వగైరా ఆకట్టుకుంటాయని సమాచారం. అందాల కీర్తి సురేష్ కథానాయికగా నటిస్తోంది. థమన్ సంగీతం అందించారు. మరో వారం పదిరోజుల్లో వస్తున్న ఈ మూవీ కోసం మహేష్ అభిమానులు ఎంతో ఆసక్తిగా వేచి చూస్తున్నారు.

# కూతురు కోసం మెగాస్టార్ ఫ్రీ ఫ్రీ ఫ్రీ...!



మెగాస్టార్ చిరంజీవి పెద్ద కూతురు సుష్మిత కొణిదెల చాలా కాలంగా ఇండస్ట్రీలో కొనసాగుతూ వస్తున్నారు. ఆమె మొన్నటి వరకు కాస్ట్యూమ్స్ డిజైనర్ గా.. స్టైలిస్ట్ గా వ్యవహరించారు. ఇప్పుడు ఆమె గోల్డ్ బాక్స్ అనే నిర్మాణ సంస్థను ఏర్పాటు చేసి సినిమాలను నిర్మిస్తున్న విషయం తెల్సిందే. సుష్మిత కొణిదెల వరుసగా ప్రాజెక్ట్ లతో తెలుగు ప్రేక్షకులకు మస్త్ ఎంటర్ టైన్మెంట్ ను అందించే ప్రయత్నాలు చేస్తున్నారు. గోల్డ్ బాక్స్ ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ లో మొదటగా సుష్మిత కొణిదెల ఒక వెబ్ సిరీస్ ను నిర్మించింది. ఆ వెబ్ సిరీస్ కు మంచి పేరు వచ్చింది. ఆ వెబ్ సిరీస్ తెచ్చిన పేరుతో సినిమాల నిర్మాణం పై మెగా డాటర్ దృష్టి పెట్టింది. చేతిలో పెద్ద మెగా హీరోలు ఉన్నా... పెద్ద దర్శకులు చాలా మంది పరిచయం ఉన్నా కూడా సుష్మిత మొదటగా ఒక చిన్న సినిమాను నిర్మించారు. ఆ సినిమా విడుదలకు సిద్దం అయ్యింది. సుష్మిత గోల్డ్ బాక్స్ బ్యానర్ లో తెరకెక్కిన శ్రీదేవి శోభన్ బాబు సినిమా విడుదలకు సిద్దంగా ఉంది. ఇటీవలే ఆచార్య సినిమా ప్రీ రిలీజ్ వేడుక లో శ్రీదేవి శోభన్ బాబు సినిమాకు సంబంధించిన ట్రైలర్ ను విడుదల చేయడం జరిగింది. ఒక సినిమా ప్రీ రిలీజ్ వేడుకలో మరో సినిమా ట్రైలర్ ను విడుదల చేయడం అనేది ఇప్పటి వరకు జరగలేదు. కాని కూతురు కోసం తన సినిమా వేడుకలో ఆమె సినిమా ను చిరంజీవి ప్రమోట్ చేశాడు. కేవలం సినిమా ప్రమోషన్ మాత్రమే కాదు కూతురు నిర్మాణ సంస్థను కూడా ప్రమోట్ చేసేందుకు మెగా స్టార్ సిద్దం అయినట్లుగా తెలుస్తోంది. ఎలాగూ శ్రీదేవి శోభన్ బాబు సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో చిరంజీవి భాగస్వామ్యం అవుతారు. అంతకు మించి అన్నట్లుగా గోల్డ్ బాక్స్ బ్యానర్ లో ఒక సినిమాను చేసేందుకు చిరంజీవి ఓకే చెప్పాడని ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. కథ మరియు దర్శకుడు సెట్ అయితే గోల్డ్ బాక్స్ బ్యానర్ లో కూతురు కోసం సినిమాను చేసేందుకు గాను చిరంజీవి ఓకే చెప్పడం జరిగిందట. చిరంజీవి సినిమా అంటే మినిమంగా 60 నుండి 80 కోట్ల బడ్జెట్ ఉంటుంది. సుష్మిత ఆ స్థాయిలో పెట్టనవసరం లేకుండా తన పారితోషికం మొత్తంను రద్దు చేసుకునేందుకు కూడా చిరంజీవి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. మెగా కాంపౌండ్ నుండి అందుతున్న సమాచారం ప్రకారం చిరంజీవి జీరో పారితోషికంతో కూతురు సుష్మిత కొణిదెల బ్యానర్ గోల్డ్ బాక్స్ లో సినిమాను చేసేందుకు ఓకే చెప్పాడట. కూతుర్ల కోసం చిరంజీవి ఎన్నో చేస్తాడు. ఇప్పుడు ఒక సినిమాను ఫ్రీ ఫ్రీ గా కూతురు బ్యానర్ లో నటించేందుకు మెగాస్టార్ ఓకే చెప్పాడు. ఆయన ఒక్కో సినిమాను ఇచ్చే డేట్లను అనుసారంగా 30 కోట్ల నుండి 50 కోట్ల వరకు పారితోషికం తీసుకుంటాడని టాక్. అంత మొత్తాన్ని కూడా కూతురు కోసం వదిలేశాడు. మరి సుష్మిత ఈ ఆఫర్ ను ఎంత త్వరగా సద్వినియోగం చేసుకుంటుందో చూడాలి. ఇక చిరు సినిమాల విషయానికి వస్తే ఆచార్య సినిమా ఈ వారంలో విడుదల కాబోతుంది. ఇదే ఏడాది చివరి వరకు గాడ్ పాదర్ విడుదల కాబోతుంది. మరో వైపు భోళా శంకర్ మరియు వాల్తేరు వీరన్న సినిమాల్లో కూడా నటిస్తున్నాడు. ప్రస్తుతం కమిట్ అయిన సినిమాలన్నీ పూర్తి అయితే అప్పుడు కూతురు సినిమా పట్టాలెక్కే అవకాశం ఉంది. అంటే వచ్చే ఏడాది ద్వితీయార్థంలో కూతురు సినిమా ను చిరు చేసే అవకాశాలు ఉన్నాయని మెగా కాంపౌండ్ నుండి సమాచారం అందుతోంది.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989